


సెక్యూరిటీస్ మార్కెట్ పై

# బుక్‌లెట్

## ఇన్వెస్టర్‌ల దృష్టి కోణం నుంచి అర్థం చేసుకోవడం

भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India



BSE INVESTORS' PROTECTION FUND

NSE IPFT

MSE METROPOLITAN STOCK EXCHANGE Investor Protection Fund Trust

NSDL Technology, Trust & Reach IPFT

CDSL INVESTOR PROTECTION FUND TRUST

నిరాకరణ:

ఈ ప్రచురణలో పొరపాట్లు లేదా మినహాయింపులను నివారించడానికి అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ,ఈ మెటీరియల్ ఉపయోగించడం వల్ల ఎవరికైనా, ఎలాంటి నష్టం లేదా హాని వాటిల్లినట్లయితే దానికి ప్రచురణకర్తలు బాధ్యత కలిగి ఉండరు.

సంయుక్తంగా వీరి ద్వారా తయారు చేయబడింది:

- సెక్యూరిటీస్ అండ్  ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
- బిఎస్ఈ లిమిటెడ్
- నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్
- నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
- సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్
- మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్చేంజ్లు ఇండియా లిమిటెడ్

ముద్రించిన వారు:

ఎస్ఈబిఐ
తేదీ: ౨౩ నవంబర్, ౨౦౨౦

చదివేవారికి గమనిక:
సెక్యూరిటీల మార్కెట్ గురించి క్లుప్తంగా, ప్రాథమిక సమాచారాన్ని మీకు అందించడమే ఈ బుక్లెట్ లక్ష్యం. తదుపరి సందేహాలు ఉన్నట్లయితే మీరు ఎస్ఈబిఐ, బిఎస్ఈ, ఎన్ఎస్ఈ, ఎమ్ఎస్ఈఐ, ఎన్ఎస్డిఎల్ మరియు సిడిఎస్ఎల్ వెబ్ సైట్లలో లభ్యమయ్యే ఆన్లైన్ మెటీరియల్ని సందర్శించవచ్చు.

“ఈ మెటీరియల్లో ఉన్న సమాచారం సెక్యూరిటీస్ మార్కెట్కు సంబంధించిన విద్యా మరియు అవగాహన ప్రయోజనాల కొరకు మాత్రమే మరియు సాధారణ పబ్లిక్ కొరకు లాభాపేక్ష లేని, విద్యా మరియు అవగాహన కార్యకలాపాల కొరకు మాత్రమే ఉపయోగించబడుతుంది.

ఈ మెటీరియల్ యొక్క ఏ భాగాన్ని కూడా ఎస్ఈబిఐ లేదా స్టాక్ఎ ఎక్స్చేంజ్ లేదా డిపాజిటరీల నుంచి అనుమతి లేకుండా ఏదైనా డిస్క్, టేప్, పెర్ఫోరేటెడ్ మీడియా లేదా ఇతర సమాచారాన్ని భద్రపరిచే పరికరం మొదలైన వాటి ద్వారా కాపీ చేయడం లేదా పునరుత్పత్తి చేయడం చేయరాదు.

ఈ మెటీరియల్ ఉపయోగించడం వల్ల ఎవరికైనా ఏ రూపంలోనైనా కలిగే ఏ నష్టం లేదా హానికి ఎస్ఈబిఐ లేదా స్టాక్ ఎక్స్ఛేంజ్ లేదా డిపాజిటరీలు బాధ్యత వహించరు.

ఈ మెటీరియల్లో తప్పులు లేదా మినహాయింపులు లేకుండా చూడటానికి అన్ని ప్రయత్నాలు చేయబడ్డాయి. ఇటీవల మార్కెట్ పరిణామాలు మరియు ప్రోత్సాహాల కొరకు, పాఠకులు నియతానుసారంగా ప్రకటించే తాజా చట్టాలు, మార్గదర్శకాలు, ఆదేశాలు మరియు ఇతర సంబంధిత డాక్యుమెంట్లను రిఫర్ చేయాలని కోరబడుతోంది. ఏవైనా సూచనలు లేదా ఫీడ్బ్యాక్ కొరకు, దయచేసి visitsebi@sebi.gov.in ద్వారా మాకు ఇమెయిల్ చేయండి.

| సూచిక | | పేజీ నెంబరు: |
|---|---|---|
| **సెక్యూరిటీస్ మార్కెట్‌కు పరిచయం** | | |
| ౧ | సెక్యూరిటీస్ మార్కెట్ కొరకు రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ | ౦౨ |
| ౨ | సెక్యూరిటీస్ మరియు సెక్యూరిటీస్ మార్కెట్ అంటే ఏమిటి? | ౦౩ |
| ౩ | ప్రైమరీ మార్కెట్ మరియు సెకండరీ మార్కెట్ | ౦౫ |
| ౪ | సెక్యూరిటీస్ మార్కెట్‌లో మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్‌లు మరియు మార్కెట్ మధ్యవర్తులు ఎవరు? | ౦౭ |
| **పెట్టుబడి యొక్క ప్రాథమికాంశాలు** | | |
| ౫ | సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడంలో కీలక ప్రమాదాలు | ౦౯ |
| ౬ | ప్రమాదాన్ని ఎలా నివారించాలి? | ౧౦ |
| **అకౌంట్ తెరిచే ప్రక్రియ** | | |
| ౭ | సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి ముందస్తుగా అవసరమైనవి | ౧౦ |
| ౮ | ఒక అకౌంట్ తెరవడానికి అవసరం అయ్యే ప్రక్రియ: మీ ఖాతాదారుడిని తెలుసుకోండి (కెవైసి) ప్రక్రియ | ౧౧ |
| ౯ | బేసిక్ సర్వీసెస్ డీమ్యాట్ అకౌంట్ (బిఎస్‌డిఎ) | ౧౨ |
| ౧౦ | పవర్ ఆఫ్ అటార్నీ | ౧౩ |
| ౧౧ | నామినేషన్ | ౧౪ |
| **సెక్యూరిటీస్ మార్కెట్‌లో నేను ఎలా పెట్టుబడి పెట్టాలి?** | | |
| ౧౨ | ప్రైమరీ మార్కెట్ ద్వారా పెట్టుబడి | ౧౪ |
| ౧౩ | ప్రైమరీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ప్రక్రియ | ౧౫ |
| ౧౪ | బ్లాక్ చేయబడ్డ అకౌంట్ ద్వారా మద్దతు ఇచ్చే అప్లికేషన్ (ఎఎస్‌బిఎ) | ౧౬ |
| ౧౫ | సెకండరీ మార్కెట్ ద్వారా పెట్టుబడి | ౧౬ |
| ౧౬ | ట్రేడింగ్ రోజులు మరియు ట్రేడింగ్ మరియు ట్రేడ్‌ల సెటిల్‌మెంట్ | ౧౭ |
| ౧౭ | కాంట్రాక్ట్ నోట్ | ౧౮ |
| ౧౮ | ఇన్వెస్టర్‌లకు ఎస్ఎంఎస్ మరియు ఇమెయిల్ అలర్ట్ | ౧౯ |
| ౧౯ | రన్నింగ్ అకౌంట్ ఆథరైజేషన్ | ౨౦ |
| ౨౦ | ట్రేడ్ వెరిఫికేషన్ | ౨౦ |
| ౨౧ | మార్జిన్ మనీ అంటే ఏమిటి? | ౨౧ |
| ౨౨ | స్టాక్ బ్రోకర్ మరియు డిపాజిటరీ నుంచి స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్ పాల్గొనేవారు | ౨౧ |
| ౨౩ | కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ (సిఎఎస్) | ౨౨ |
| ౨౪ | డెరివేటివ్స్ మార్కెట్ | ౨౨ |
| **మ్యూచువల్ ఫండ్స్ మరియు ఈటిఎఫ్లు** | | |
| ౨౫ | మ్యూచువల్ ఫండ్స్ | ౨౩ |
| ౨౬ | మ్యూచువల్ ఫండ్స్‌లో ఎలా పెట్టుబడి పెట్టాలి? | ౨౪ |
| ౨౭ | మ్యూచువల్ ఫండ్స్‌లో ప్రోడక్ట్ లేబులింగ్ | ౨౪ |
| ౨౮ | ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లు (ఈటిఎఫ్) | ౨౫ |
| **సెక్యూరిటీస్ మార్కెట్‌లో క్లేశ నివృత్తి** | | |
| ౨౯ | ఎస్ఈబిఐ ఫిర్యాదుల క్లేశనివృత్తి సిస్టమ్ (స్కోర్స్) | ౨౫ |
| ౩౦ | స్టాక్ ఎక్స్ఛేంజీ మరియు డిపాజిటరీ యొక్క ఇన్వెస్టర్ సర్వీసెస్ సెల్ | ౨౬ |
| ౩౧ | మధ్యవర్తిత్వ యంత్రాంగం | ౨౭ |

| | |
|---|---|
| క్లెయిం చేయని షేర్‌లు/చెల్లించని డివిడెండ్ మొత్తం గురించి సమాచారం – ఐఈపిఎఫ్ | ౨౭ |
| అనుబంధం<br>౩౨ అనుబంధం – ౧ సెక్యూరిటీస్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం/ట్రేడింగ్‌లో చేయదగినవి మరియుచేయకూడనివి<br>౩౩ అనుబంధం – ౨ ఇన్వెస్టర్‌ల హక్కులు మరియు బాధ్యతలు<br>౩౪ అనుబంధం – ౩ రిజిస్టర్ కాని ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లకు విరుద్ధంగా హెచ్చరిక<br>౩౫ అనుబంధం – ౪ ఎఎస్‌బిఎలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) | <br><br>౨౮<br>౩౦<br><br>౩౧<br>౩౪ |

జారీ చేసిన వారు

भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

NSE IPFT

BSE INVESTORS' PROTECTION FUND

MSE METROPOLITAN STOCK EXCHANGE
Investor Protection Fund Trust

NSDL Technology, Trust & Reach IPFT

CDSL INVESTOR PROTECTION FUND TRUST

అభినందనలు మరియు నమస్కారం...

> మీరు ఒక కంపెనీ షేర్లు, సెక్యూరిటీస్ మార్కెట్‌లో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్న పెట్టుబడిదారుడా?

అలా అయితే, మీరు సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడంలో ఉండే ప్రాథమికాంశాలను అర్థం చేసుకోవడానికి ఇష్టపడవచ్చు.

ఈ బుక్‌లెట్ ఏదైనా నిర్దిష్ట పెట్టుబడికి గైడ్‌గా పనిచేయదు, అయితే ఇది సెక్యూరిటీల మార్కెట్‌కు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని అందిస్తుంది. ఈ బుక్‌లెట్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ), ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ), పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పిఎఫ్‌ఆర్‌డిఎ), మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఎమ్‌సిఎ), మొదలైన ఇతర రెగ్యులేటర్‌ల చట్రం కింద ఉన్న సంస్థల్లో పెట్టుబడుల గురించి కాదు.

# ౧

## సెక్యూరిటీస్ మార్కెట్ కొరకు రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్




ఒక కంపెనీ షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ యొక్క యూనిట్‌లు, డెరివేటివ్స్ మొదలైన సెక్యూరిటీల యొక్క కొనుగోలు, అమ్మకం మరియు వ్యవహారాలు, మరియు స్టాక్ ఎక్స్చేంజీలు, కమాడిటీస్ డెరివేటివ్ ఎక్స్చేంజీలు మరియు డిపాజిటరీలు ఎస్ఈబిఐ చట్టం, ౧౯౯౨ (ఎస్ఈబిఐ చట్టం) మరియు వివిధ ఎస్ఈబిఐ నిబంధనలు/ సర్క్యులర్ లు/మార్గదర్శకాలు/ ఆదేశాల పరంగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఈబిఐ) పరిధిలోకి వస్తాయి.

ఎస్ఈబిఐ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ౧౯౯౨ ఏప్రిల్ ౧౨న ఎస్ఈబిఐ ఏర్పాటు చేయబడింది. సెక్యూరిటీస్ పెట్టుబడిదారుల ప్రయోజనాలను సంరక్షించడం, సెక్యూరిటీల మార్కెట్ అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు సెక్యూరిటీస్ మార్కెట్ మరియు దానికి సంబంధించిన లేదా ఘటనాత్మక విషయాలను నియంత్రించడం అనేది ఎస్ఈబిఐ మాండేట్.

ప్రస్తుతం, 'సెక్యూరిటీస్ మార్కెట్'కు సంబంధించి నాలుగు చట్టాలున్నాయి.

- ఎస్ఈబిఐ ఆక్ట్, ౧౯౯౨, ఇది ఎస్ఈబిఐకి వీటికి సంబంధించిన చట్టబద్ధమైన అధికారాలను కల్పించింది. (౧) సెక్యూరిటీల్లో పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడటం, (౨) సెక్యూరిటీల మార్కెట్ అభివృద్ధిని ప్రోత్సహించడం, (3) సెక్యూరిటీల మార్కెట్‌ని క్రమబద్ధీకరించడం.
- కంపెనీస్ ఆక్ట్స్టం, ౨౦౧౩, సెక్యూరిటీల జారీ, కేటాయింపు మరియు బదిలీ, మరియు సెక్యూరిటీల పబ్లిక్ ఇష్యూల్లో సంబంధిత విషయాలకు సంబంధించిన నిబంధనలను అందిస్తుంది
- సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (రెగ్యులేషన్) ఆక్ట్, ౧౯౫౬, ఇది స్టాక్ ఎక్స్చేంజ్‌లో సెక్యూరిటీల్లో లావాదేవీలను గుర్తించడం మరియు క్రమబద్ధీకరించడాన్ని అందిస్తుంది.
- డిపాజిటరీస్ ఆక్ట్, ౧౯౯౬, ఇది డీమెటీరియలైజ్డ్ (డీమ్యాట్) షేర్ల యాజమాన్యతను ఎలక్ట్రానిక్‌గా నిర్వహించడం మరియు బదిలీ చేయడాన్ని అందిస్తుంది.



# ౨

## సెక్యూరిటీస్ మరియు సెక్యూరిటీస్ మార్కెట్ అంటే ఏమిటి?

ఈక్విటీ షేర్‌లు లేదా సాధారణంగా షేర్లుగా పిలవబడే ఇవి, ఒక కంపెనీలో యాజమాన్యత వాటాకు ప్రాతినిధ్యం వహిస్తాయి. కంపెనీ షేర్‌ల్లో పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్‌ని షేర్‌హోల్డర్ అని అంటారు, వీరు కంపెనీ లాభాల నుంచి డివిడెండ్ వంటి అన్ని కార్పోరేట్ ప్రయోజనాలను పొందడానికి అర్హత కలిగి ఉంటారు. కంపెనీ జనరల్ మీటింగ్‌లో కంపెనీ నిర్ణయం తీసుకునే ప్రక్రియకు సంబంధించి ఓటు వేసే హక్కు కూడా ఇన్వెస్టర్‌కు ఉంటుంది.



డెట్(రుణ) సెక్యూరిటీలు అనేది ఇన్వెస్టర్ నుంచి కంపెనీ/సంస్థ ద్వారా తీసుకున్న డబ్బుకు ప్రాతినిధ్యం వహిస్తుంది, ఇది ఇన్వెస్టర్‌కు తిరిగి చెల్లించబడుతుంది. డెట్ సెక్యూరిటీస్‌ని డిబెంచర్‌లు లేదా బాండ్‌లు అని కూడా పిలుస్తారు. డెట్ సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్‌కు వడ్డీ చెల్లింపు మరియు అసలు (అంటే పెట్టుబడి పెట్టిన డబ్బు) తిరిగి అందుకునే హక్కు ఉంటుంది. డెట్ సెక్యూరిటీలు ఒక నిర్ణీత కాలానికి జారీ చేయబడతాయి, దీని చివరిలో సెక్యూరిటీలను జారీ చేసే వారు రీడీమ్ చేసుకోవచ్చు. డెట్ సెక్యూరిటీస్ సెక్యూర్డ్ (కొల్లాటరల్ ద్వారా మద్దతుతో) లేదా అన్‌సెక్యూర్డ్‌గా ఉండవచ్చు.




డెరివేటివ్‌లు అనేవి ఆర్థిక పరికరాలు, వీటి విలువ షేర్లు, డెట్ సెక్యూరిటీలు, కమాడిటీస్ మొదలైన మరో ఆస్తి యొక్క విలువపై ఆధారపడి ఉంటుంది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ డెరివేటివ్స్‌లోని ప్రధాన రకాలు ఫ్యూచర్స్ మరియు ఆప్షన్‌లు.



మ్యూచువల్ ఫండ్స్ అనేవి అనేకమంది పెట్టుబడిదారుల నుంచి సేకరించబడిన డబ్బుతో రూపొందించబడ్డ ఒక రకమైన ఆర్థిక పరికరం. షేర్లు, బాండ్లు, మనీ మార్కెట్ ఇనుస్ట్రుమెంట్స్ మరియు ఇతర ఆస్తులు వంటి సెక్యూరిటీల్లో ఈ ఫండ్స్/మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి పెడతారు.




సెక్యూరిటీ మార్కెట్ అనేది పెట్టుబడిదారులకు (పబ్లిక్) ఈక్విటీ షేర్లు, డెట్ సెక్యూరిటీలు మొదలైన సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా కంపెనీలు నిధులను సమీకరించుకునే ప్రదేశం. అలానే ఇక్కడ ఇన్వెస్టర్‌లు వివిధ సెక్యూరిటీలను (షేర్లు, బాండ్లు మొదలైనవి) కొనుగోలు చేయవచ్చు లేదా విక్రయించవచ్చు. షేర్లను (లేదా సెక్యూరిటీలు) ప్రజలకు జారీ చేసిన తరువాత, కంపెనీ స్టాక్ ఎక్స్చేంజ్‌లలో ఈ షేర్లను (లేదా సెక్యూరిటీలను) జాబితా చేయాల్సి ఉంటుంది. సెక్యూరిటీస్ మార్కెట్ అనేది క్యాపిటల్ మార్కెట్‌లో ఒక భాగం.



ఇన్వెస్టర్‌ల నుండి అవసరమైన వారికి పొదుపును కేటాయించడానికి వీలు కల్పించడమే సెక్యూరిటీస్ మార్కెట్ ప్రాథమిక విధి. ఫండ్స్ అవసరం ఉన్న కంపెనీలు/సంస్థల సెక్యూరిటీల్లో ఇన్వెస్టర్‌లు ఇన్వెస్ట్ చేసినప్పుడు ఇది జరుగుతుంది. వడ్డీ, డివిడెండ్, మూలధన వృద్ధి, బోనస్ వంటి ప్రయోజనాలను పొందడానికి ఇన్వెస్టర్‌లు అర్హులు. ఇలాంటి పెట్టుబడులు దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి.




సెక్యూరిటీస్ మార్కెట్‌లో రెండు పరస్పరాధారిత మరియు విడదీయరాని విభాగాలున్నాయి, ఇవి దిగువ పేర్కొన్న విధంగా ఉంటాయి:



# 3

## ప్రైమరీ మార్కెట్ మరియు సెకండరీ మార్కెట్




ప్రైమరీ మార్కెట్: ఈ మార్కెట్‌ని కొత్త ఇష్యూస్ మార్కెట్ అని కూడా అంటారు, ఇందులో కంపెనీ/ సంస్థలు కొత్త సెక్యూరిటీలను (షేర్లు, డిబెంచర్లు, బాండ్లు, మొదలైనవి) జారీ చేయడం ద్వారా ప్రజల నుంచి నిధులను (మూలధనం) సేకరిస్తాయి.

సెక్యూరిటీస్ జారీ చేసేవారు రెండురకాలు:

- కార్పొరేట్ సంస్థలు (కంపెనీలు) ఇవి ప్రధానంగా ఈక్విటీ ఇనుస్ట్రుమెంట్స్ (షేర్లు) మరియు డెట్ ఇనుస్ట్రుమెంట్ లు (బాండ్‌లు, డిబెంచర్‌లు, మొదలైనవి) జారీ చేస్తాయి.
- ప్రభుత్వం (కేంద్రం అదేవిధంగా రాష్ట్రం) డెట్ సెక్యూరిటీస్ జారీ చేస్తుంది (డేటెడ్ సెక్యూరిటీస్ మరియు ట్రెజరీ బిల్లులు).

ప్రైమరీ మార్కెట్‌లో చేయబడే ఇష్యూల రకాలు:

### ౧ పబ్లిక్ ఇష్యూ



సెక్యూరిటీలు అందరికీ జారీ చేయబడతాయి, ఎవరైనా వాటికి సబ్‌స్క్రైబ్ కావొచ్చు. ఈక్విటీ షేర్‌ల పబ్లిక్ ఇష్యూను దిగువ పేర్కొన్న విధంగా వర్గీకరించవచ్చు:

#### ౧. ప్రాథమిక పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ):

ఇందులో షేర్‌ల మొదటి పబ్లిక్ ఆఫర్ కంపెనీ ద్వారా చేయబడుతుంది. ఐపిఓ దిగువ పేర్కొన్న రూపాల్లో ఉండవచ్చు:

-        షేర్‌లను తాజాగా జారీ చేయడం పబ్లిక్ ఇన్వెస్టర్‌లకు కంపెనీ ద్వారా కొత్త షేర్‌లు జారీ చేయడం. ఈ తరహా జారీలో, ఇష్యూ ఏ ఉద్దేశ్యంతో అయితే చేయబడిందో, దానికి ఉపయోగించడానికి ఇన్వెస్టర్‌ల నిధులు కంపెనీకి వెళతాయి.

-        అమ్మకానికి ఆఫర్ చేయడం ఇందులో ప్రమోటర్‌లు లేదా ఆర్థిక సంస్థలు లేదా ఎవరైనా ఇతర వ్యక్తి వంటి ప్రస్తుత షేర్‌హోల్డర్‌లు తమ హోల్డింగ్‌ని పబ్లిక్‌కు ఆఫర్ చేయడం. ఈ తరహా ఇష్యూలో ఇన్వెస్టర్‌ల నిధులు కంపెనీకి కాకుండా నేరుగా షేర్లు విక్రయించిన వారికి వెళతాయి.

### ౨. ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఓ):

గతంలో ఐపిఓని జారీ చేసిన జారీదారుడు/కంపెనీ ద్వారా పబ్లిక్‌కు తాజాగా సెక్యూరిటీ జారీ చేయడం ద్వారా ఇది చేయబడుతుంది.

### ౨ ప్రిఫరెన్షియల్ ఇష్యూ



ఈ ఇష్యూ విధానంలో, ప్రమోటర్లు, వ్యూహాత్మక పెట్టుబడిదారులు, ఉద్యోగులు మొదలైన ఇన్వెస్టర్‌లకు సెక్యూరిటీలు జారీ చేయబడతాయి.

### 3 రైట్స్ జారీ



కంపెనీ తన ఇప్పటికే ఉన్న షేర్ హోల్డర్లకు ప్రస్తుతం ఉన్న షేర్ హోల్డింగ్‌కు అనులోమానుపాతంలో, కొత్తగా జారీ చేసిన షేర్‌లను సబ్‌స్క్రైబ్ చేసే హక్కును కల్పించడాన్ని, రైట్స్ ఇష్యూ అని అంటారు.

### ౪ బోనస్ జారీ



ఒక కంపెనీ ప్రస్తుత షేర్ హోల్డర్‌లకు తమ ప్రస్తుత షేర్ హోల్డింగ్‌కు అనుపాతంలో ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా అదనపు షేర్‌లను జారీ చేసినట్లయితే, దానిని బోనస్ ఇష్యూ అని అంటారు.

ఒక కంపెనీ ప్రస్తుత షేర్ హోల్డర్‌లకు తమ ప్రస్తుత షేర్ హోల్డింగ్‌కు అనుపాతంలో ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా అదనపు షేర్‌లను జారీ చేసినట్లయితే, దానిని బోనస్ ఇష్యూ అని అంటారు.

పబ్లిక్ నుంచి ఫండ్స్ సేకరించడానికి, కంపెనీలు ఎస్ఈబిఐ వద్ద ఆఫర్ డాక్యుమెంట్‌ని ఫైల్ చేయాల్సి ఉంటుంది, దీనిని డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ లేదా డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్ అని అంటారు. ప్రాస్పెక్టస్‌లో కంపెనీ చరిత్ర, ప్రమోటర్ల వివరాలు, బిజినెస్ మోడల్, కంపెనీ ఆర్థిక చరిత్ర, ఆ వ్యాపారంలోని రిస్క్‌లు, ఏ ప్రయోజనం కోసం డబ్బు సేకరిస్తున్నారు, ఇష్యూ నిబంధనలు, ఆ కంపెనీ షేర్లపై పెట్టుబడి పెట్టడానికి ఒక వివేచనాత్మక నిర్ణయం తీసుకోవడానికి ఇన్వెస్టర్‌కు సాయపడే ఇతర సమాచారం వంటి వివరాలు ఉంటాయి. ప్రైమరీ మార్కెట్‌లో జారీ చేసిన సెక్యూరిటీలు ఇష్యూ ముగిసిన తేదీ నుంచి ఆరు (౦౬) పనిదినాల కంటే తక్కువ సమయంలో గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్చేంజ్‌లో జాబితా చేయబడతాయి. ఆ తర్వాత షేర్లు గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్చేంజీల్లో జాబితా చేయబడుతాయి. ఇక్కడ షేర్ల తదుపరి ట్రేడింగ్ జరుగుతుంది. కంపెనీ ద్వారా కేటాయించబడ్డ షేర్లు ఇన్వెస్టర్ యొక్క డీమ్యాట్ అకౌంట్‌లో క్రెడిట్ చేయబడతాయి, ఇది ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ డిపాజిటరీ ద్వారా డిపాజిటరీ ద్వారా నిర్వహించబడుతుంది. పాల్గొనేవారు(డిపి). ఒక పెట్టుబడిదారుడు ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్ ద్వారా స్టాక్ ఎక్స్చేంజీల్లో వాటాలను విక్రయించవచ్చు మరియు డబ్బును అందుకోవచ్చు.

भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India


సెకండరీ మార్కెట్: ప్రైమరీ మార్కెట్‌లో సెక్యూరిటీలు జారీ అయిన తరువాత, అవి స్టాక్ ఎక్స్చేంజీల్లో జాబితా చేయబడతాయి, ఇన్వెస్టర్‌లు ఈ లిస్టెడ్ సెక్యూరిటీలను ఆ స్టాక్ ఎక్స్చేంజ్‌ల ద్వారా కొనుగోలు చేయవచ్చు లేదా విక్రయించవచ్చు. స్టాక్ ఎక్స్చేంజీల్లో రెండు ప్రధాన సెగ్మెంట్‌లు ఉంటాయి - క్యాష్ మార్కెట్ సెగ్మెంట్ మరియు డెరివేటివ్స్ మార్కెట్ సెగ్మెంట్.



# ౪

**సెక్యూరిటీస్ మార్కెట్లో మార్కెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్లు మరియు మార్కెట్ ఇంటర్మీడియరీలు ఎవరు?**

మార్కెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్లు: సెక్యూరిటీల మార్కెట్లో (ఇష్యూ, కొనుగోలు మరియు అమ్మకాలు వంటి) లావాదేవీలకు అవకాశం కల్పించే మౌలిక సదుపాయాలను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు, డిపాజిటరీలు మరియు క్లియరింగ్ కార్పొరేషన్ల ద్వారా అందించబడతాయి. ఈ సంస్థలను మార్కెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్స్ (ఎమ్ఐఐలు) అంటారు. ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ మార్కెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్ల (ఎమ్ఐఐలు) జాబితాకు లింక్ ఇక్కడ లభ్యమవుతుంది: https://www.sebi.gov.in/intermediaries.html



స్టాక్ ఎక్స్ఛేంజీ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్ల ద్వారా, మార్కెట్ నిర్ణయించిన ధరలకు, సరసమైన రీతిలో సెక్యూరిటీల క్రయ విక్రయాలను సులభతరం చేయడానికి దేశవ్యాప్త కంప్యూటరైజ్డ్ స్క్రీన్ ఆధారిత ట్రేడింగ్ ప్లాట్ఫారాన్ని అందిస్తుంది. భారతదేశంలో ఎస్ఈబిఐ గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల జాబితా ఈ లింక్‌లో లభ్యం అవుతుంది:
https://www.sebi.gov.in/stock-exchanges.html.



దేశవ్యాప్తంగా ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్ బిఎస్ఈ లిమిటెడ్ (బిఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) మరియు మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎమ్ఎస్ఈ).

క్లియరింగ్ కార్పొరేషన్లు: క్లియరింగ్ కార్పొరేషన్ల ప్రధాన విధి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో అమలు చేసిన ట్రేడ్‌ల సెటిల్మెంట్‌కు గ్యారెంటీ ఇవ్వడం. మరోవిధంగా చెప్పాలంటే, క్లియరింగ్ కార్పొరేషన్లు ప్రతి కొనుగోలుదారు తాను కొనుగోలు చేసిన సెక్యూరిటీలను మరియు ప్రతి అమ్మకందారు తాను విక్రయించిన సెక్యూరిటీలకు డబ్బును పొందేందుకు గ్యారెంటీని ఇస్తుంది.

NSE Clearing

Metropolitan Clear

Indian Clearing Corporation Limited
ICCL
Reliability builds relationships

**డిపాజిటరీలు:** డిపాజిటరీలు డీమెటీరియలైజ్డ్ / ఎలక్ట్రానిక్ రూపంలో ఇన్వెస్టర్‌ల సెక్యూరిటీలను కలిగి ఉండి, డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి) ద్వారా ఇన్వెస్టర్‌లకు డీమ్యాట్ సేవలు అందించే సంస్థలు. మన దేశంలో నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) అనే రెండు డిపాజిటరీలు ఉన్నాయి. ప్రతి డిపాజిటరీ కింద, రిజిస్టర్డ్ డిపాజిటరీ పార్టిసిపెంట్‌లు (డిపిలు) (బ్యాంకుల బ్రాంచీల వంటివి) ఉంటాయి, ఇవి ఇన్వెస్టర్‌లకు డీమ్యాట్ ఖాతా తెరవడం మరియు నిర్వహించడం, షేర్ల డీమెటీరియలైజేషన్ మొదలైన వివిధ రకాల సేవలను అందిస్తాయి.

మార్కెట్ ఇంటర్‌మీడియరీస్ ప్రైమరీ మరియు సెకండరీ మార్కెట్‌లు సజావుగా పనిచేయడంలో కీలకంగా పాల్పంచుకుంటారు. ఈ మార్కెట్ ఇంటర్‌మీడియరీలు సెక్యూరిటీల క్రయ విక్రయాలకు, సెక్యూరిటీల ట్రేడింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించడానికి ఆర్డర్‌లను అమలు చేసే ప్రక్రియకు మద్దతు ఇస్తాయి. ముఖ్యమైన ఇంటర్ మీడియరీల్లో స్టాక్ బ్రోకర్‌లు, డిపాజిటరీ పార్టిసిపెంట్‌లు, మర్చంట్ బ్యాంకర్లు, షేర్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు, రిజిస్ట్రార్లు మొదలైన వారు ఉంటారు. అటువంటి ఇంటర్‌మీడియరీలు అందరూ కూడా ఎస్ఈబిఐ వద్ద రిజిస్టర్ చేసుకుంటారు మరియు ఇన్వెస్టర్‌లను సంరక్షించడానికి నిర్దిష్ట నిబంధనలకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. ఎస్ఈబిఐ ద్వారా గుర్తింపు పొందిన మార్కెట్ ఇంటర్‌మీడియరీల లిస్ట్‌ని దిగువ లింక్ ద్వారా పొందవచ్చు: https://www.sebi.gov.in.




## పెట్టుబడి యొక్క ప్రాథమికాంశాలు


సెక్యూరిటీస్ మార్కెట్‌లో మీరు పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి ముందు, మీ పెట్టుబడి ఉద్దేశాలు, లక్ష్యాలు మరియు రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని (మీరు రిస్క్ తీసుకోవడానికి ఎంత అవకాశం ఉంది) అర్థం చేసుకోవడం మరియు గుర్తించడం అవసరం. ప్రతి పెట్టుబడి నిర్ణయం కూడా మీ అవసరాలు మరియు ఆవశ్యకతలను ప్రతిబింబించాలి మరియు మీరు కోరుకున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉండాలి. ఉదాహరణకు, స్థిరమైన రిటర్న్‌లు ఇచ్చే సురక్షితమైన ఉత్పత్తుల్లో మీరు పెట్టుబడి పెట్టడానికి సంసిద్ధులా లేదా మీరు కాస్తంత ఎక్కువ రిస్క్ తీసుకోవాలని అనుకున్నట్లయితే అధిక రిటర్న్‌లు ఇచ్చే ప్రొడక్ట్‌ల్లో పెట్టుబడి పెట్టవచ్చు. ప్రతి పెట్టుబడి ఆ పెట్టుబడి సహజసిద్ధంగానే విలువలో మార్పు ప్రమాదంతో వస్తుంది. ఉదాహరణకు, ఆటోమొబైల్ పరిశ్రమ షేర్లలో పెట్టుబడి, ఆటోమొబైల్ పరిశ్రమతో జతచేయబడ్డ రిస్క్ ను ఆకర్షిస్తుంది (అమ్మకాలు పైకి లేదా కిందకు వెళ్లవచ్చు లేదా ఇతర బ్రాండ్‌ల కంటే ఎక్కువ కార్లు విక్రయించబడవచ్చు మొదలైనవి.)



మీరు మీ లక్ష్యాలను నిర్ణయించుకున్న తరువాత, మరియు మీ రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని గుర్తించిన తరువాత, దయచేసి మీరు పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్న మొత్తం, మరియు మీరు పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్న కాలవ్యవధిని నిర్ణయించుకోండి. రిస్క్ తీసుకునే సామర్థ్యం ప్రతి పెట్టుబడిదారుడికి భిన్నంగా ఉంటుంది. ఇది లక్ష్యాలు, ఇన్వెస్టర్ వయస్సు పై ఆధారపడి ఉంటుంది.



ఇన్వెస్టర్‌లు తమ హక్కులు, బాధ్యతలు, పెట్టుబడి పెట్టడానికి సంబంధించి చేయదగిన మరియు చేయకూడని వాటి గురించి కూడా బాగా తెలుసుకోవాలి మరియు ఈ డాక్యుమెంట్‌లు ఎస్ఈబిఐ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు మరియు డిపాజిటరీల వెబ్ సైట్/ల్లో లభ్యం అవుతాయి. సెక్యూరిటీస్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టడానికి సంబంధించి చేయదగిన మరియు చేయకూడనివి ఈ బుక్‌లెట్ యొక్క అనుబంధం-౧లో జతచేయబడ్డాయి. దీనికి అదనంగా, ఈ బుక్‌లెట్ అనుబంధం-౨లో ఇన్వెస్టర్‌ల హక్కులు మరియు బాధ్యతలు జతచేయబడ్డాయి.




ఇన్వెస్టర్‌లు కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టే ముందు వివేచనాత్మక నిర్ణయం తీసుకోవాలి. కంపెనీ కి సంబంధించిన ప్రకటనలు, కంపెనీ ప్రమోటర్లు, ప్రాజెక్టు వివరాలు, ఆర్థిక వివరాలు మొదలైన కంపెనీకి సంబంధించిన మొత్తం సమాచారాన్ని వారు జాగ్రత్తగా చదవాలి. ఈ వివరాలను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌ల్లో తెలుసుకోవచ్చు.



సెక్యూరిటీస్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి, పెట్టుబడిదారులు ఏదైనా ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌ని కూడా ఆశ్రయించవచ్చు. ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్(లు) జాబితాను దిగువ లింక్‌లో చూడవచ్చు: https://www.sebi.gov.in

అయితే, రిజిస్టర్ కాని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ల నుంచి అయాచిత పెట్టుబడి సలహాపై ఇన్వెస్టర్లు జాగ్రత్త వహించాలి. వివరాల కొరకు, మీరు ఈ బుక్‌లెట్ అనుబంధం-3ని రిఫర్ చేయవచ్చు.

## ౨

### సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడంలో కీలక ప్రమాదాలు

**మార్కెట్ రిస్క్ లేదా సిస్టమాటిక్ రిస్క్:** ఇది దేశ సెక్యూరిటీల మొత్తం పనితీరు మరియు సాధారణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించే కారకాల కారణంగా పెట్టుబడులు ఎదుర్కొనే ప్రమాదాన్ని సూచిస్తుంది.

**అన్‌సిస్టమాటిక్ రిస్క్:** అన్‌సిస్టమాటిక్ రిస్క్‌ని ఒక నిర్ధిష్ట కంపెనీ లేదా ఇండస్ట్రీతో జతచేయబడ్డ రిస్క్ అని వివరించవచ్చు.

**ద్రవ్యోల్బణం రిస్క్:** ద్రవ్యోల్బణ రిస్క్ ను కొనుగోలు శక్తి రిస్క్ అని కూడా అంటారు. ద్రవ్యోల్బణం కారణంగాకొనుగోలు శక్తి తగ్గడం వల్ల పెట్టుబడి నుంచి నగదు ప్రవాహాలు భవిష్యత్తులో వాటి విలువను కోల్పోయే అవకాశంగా నిర్వచించబడింది.

**లిక్విడిటీ రిస్క్:** పెట్టుబడిని తగినంత వేగంగా కొనుగోలు చేయడం లేదా విక్రయించలేనప్పుడు లిక్విడిటీ రిస్క్ ఏర్పడుతుంది.

**బిజినెస్ రిస్క్:** ఇది కంపెనీ వ్యాపారం ప్రభావితం కాగల లేదా ఏదైనా అననుకూలమైన కార్యకలాపం, మార్కెట్ లేదా ఆర్థిక పరిస్థితి వల్ల దాని కార్యకలాపాలను నిలిపివేసే ప్రమాదాన్ని

అస్థిరత ప్రమాదం: కంపెనీ స్టాక్ ధరలు కాలక్రమేణా హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉన్నందున అస్థిరత ప్రమాదం ఏర్పడుతుంది.

కరెన్సీ రిస్క్: ఒక పెట్టుబడిదారు విదేశీ కరెన్సీలో పెట్టుబడి పెట్టినప్పుడు లేదా విదేశీ-కరెన్సీ-వర్తకంలో పెట్టుబడులు పెట్టినప్పుడు ఎదురయ్యే విదేశీ మారక ద్రవ్య రేట్ల నుండి నష్టపోయే సంభావ్య ప్రమాదాన్ని ఇది సూచిస్తుంది.

౬

## రిస్క్‌ని ఎలా తగ్గించవచ్చు?

ఇన్వెస్టర్‌లు వివిధ మార్గాల ద్వారా రిస్క్‌ని తగ్గించడానికి ప్రయత్నించవచ్చు. అసెట్ కేటాయింపు అనే వ్యూహం ద్వారా పెట్టుబడిదారుడు వివిధ కంపెనీలు మరియు అసెట్ క్లాస్‌ల్లో తమ పెట్టుబడులను మళ్లించడం ద్వారా రిస్క్‌ని నివారించవచ్చు.

## అకౌంట్ తెరిచే ప్రక్రియ

౭

## సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి ముందస్తుగా అవసరమైనవి

ఈక్విటీ షేర్లలో పెట్టుబడి పెట్టడం కొరకు, పెట్టుబడిదారుడు మూడు ఖాతాలను ప్రారంభించాల్సి ఉంటుంది:

- బ్యాంకు ఖాతా
- ట్రేడింగ్ అకౌంట్
- డీమ్యాట్ అకౌంట్

బ్యాంకు ఖాతా

గుర్తింపుపొందినస్టాక్ఎక్స్ఛేంజ్యొక్కఎస్ఈబిఐద్వారారిజిస్టర్చేయబడ్డస్టాక్‌బ్రోకర్‌తోట్రేడింగ్ అకౌంట్ లేదా బ్రోకింగ్ అకౌంట్. ఈ అకౌంట్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో సెక్యూరిటీలను కొనుగోలు చేయడానికి మరియు అమ్మడానికి ఉపయోగించబడుతుంది. ట్రేడింగ్ అకౌంట్ ప్రారంభించడం కొరకు, మీరు అకౌంట్ ఓపెనింగ్ ఫారం నింపాల్సి ఉంటుంది, సంతకం చేసిన నో యువర్ క్లయింట్ (కెవైసి) డాక్యుమెంట్‌లను సబ్మిట్ చేయాలి.

ఖాతా తెరిచే ఫారాన్ని నింపేటప్పుడు దిగువ జాగ్రత్తలు తీసుకోండి:

- విభిన్న ఎక్స్చేంజ్‌లలో ట్రేడింగ్ కొరకు ప్రాధాన్యతలను సూచించేటప్పుడు మీరు మీ సంతకాలను ఉంచాలి.
- మీ ఖాతాలపై వర్తించే అన్ని ఛార్జీలు/ఫీజులు/బ్రోకరేజీని మీరు జాగ్రత్తగా గమనించాలి మరియు దానికి సంబంధించిన రికార్డ్‌ని ఉంచుకోవాలి.
- మీరు ట్రేడ్ చేయాలని అనుకుంటున్న సెగ్మెంట్‌లను గుర్తించండి (క్యాష్, ఎఫ్&ఓ, కరెన్సీ డెరివేటివ్ లేదా ఏదైనా ఇతర సెగ్మెంట్‌లు). డెరివేటివ్స్‌లో ట్రేడింగ్ చేయాలంటే డెరివేటివ్ ప్రొడక్ట్‌ల గురించి అవగాహన అవసరం.
- ఒకవేళ మీరు రన్నింగ్ అకౌంట్ సదుపాయం, పవర్ ఆఫ్ అటార్నీ అమలు మొదలైన అదనపు సదుపాయాలను ఉపయోగించుకోవాలని అనుకున్నట్లయితే, భవిష్యత్తులో ఎలాంటి వివాదం తలెత్తకుండా ఉండటానికి మీరు స్టాక్ బ్రోకర్‌కు నిర్దిష్ట ఆథరైజేషన్‌ని ఇవ్వాల్సి ఉంటుంది.
- ఖాతా తెరిచే ఫారంలో మీరు మీ ఇమెయిల్ చిరునామా మరియు మొబైల్ నెంబరును అందించాలి. మీరు ముఖ్యంగా తెలుసుకోవాల్సిన ట్రేడింగ్ అప్‌డేట్‌లను మీకు ఎప్పటికప్పుడు అందించడానికి బ్రోకర్ మరియు స్టాక్ ఎక్స్చేంజ్‌లు ఈ కాంటాక్ట్ వివరాలను ఉపయోగించుకుంటాయి.
- మీ రికార్డుల కొరకు మీరు ఎల్లప్పుడూ అకౌంట్ ఓపెనింగ్ ఫారం కోసం అడిగి దాని కాపీని తీసుకోవాలి.

## ౨

**ఒక అకౌంట్ తెరవడానికి అవసరం అయ్యే ప్రక్రియ: మీ ఖాతాదారుడిని తెలుసుకోండి (కెవైసి) ప్రక్రియ**

డీమ్యాట్ / ట్రేడింగ్ / బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు, మీరు నో యువర్ క్లయింట్ (కెవైసి) డాక్యుమెంట్‌లను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. కెవైసి అంటే ఏమిటి మరియు అది ఎందుకు తప్పనిసరి అనే విషయాన్ని మనం అర్థం చేసుకుందాం.

మనీ లాండరింగ్ నిరోధక చట్టం ౨౦౦౨ మరియు దాని కింద రూపొందించబడ్డ నిబంధనల కింద కెవైసి తప్పనిసరి. డీమ్యాట్/ట్రేడింగ్/బ్యాంకు అకౌంట్ తెరిచేటప్పుడు, ఖాతాదారుడు అధికారికంగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్‌లు (ఓవిడిలు) గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువు వలే సబ్మిట్ చేయాల్సి ఉంటుంది, ఈ డాక్యుమెంట్‌లు కెవైసి ఆవశ్యకతల్లో భాగంగా ఉంటాయి. పెట్టుబడిదారుడు పాన్ కార్డు/యుఐడిఎఐ-ఆధార్/పాస్‌పోర్ట్ /ఓటర్ ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్ మొదలైన సంబంధిత సపోర్టింగ్ డాక్యుమెంట్‌ల ద్వారా తన గుర్తింపు మరియు చిరునామాను నిరూపించవచ్చు. కెవైసి ఫారం సబ్మిట్ చేసిన తరువాత, ప్రత్యేక కెవైసి గుర్తింపు నెంబరు (కెఐఎన్) జనరేట్ అవుతుంది, ఎస్ఎంఎస్ /ఇమెయిల్ ద్వారా క్లయింట్‌కు తెలుపబడుతుంది. కెవైసి ఒక్కసారి మాత్రమే చేయబడుతుంది మరియు ఇది అన్ని మధ్యవర్తుల మధ్య చెల్లుబాటు అవుతుంది. సెక్యూరిటీస్ మార్కెట్‌లో మరో మధ్యవర్తితో అకౌంట్ తెరిచేటప్పుడు మీరు మళ్లీ అదే ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం లేదు.



ఈ-కెవైసి
యుఐడిఏఐ - ఆధార్/డిజి లాకర్ ఉపయోగించి ఇన్వెస్టర్‌లు ఈ-కెవైసి సదుపాయం ద్వారా కెవైసి ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

- స్టాక్ బ్రోకర్ వెబ్‌సైట్‌లో ఖాతా తెరిచే వివరాలు/ఫారం ఆన్‌లైన్‌లో నింపండి.
- తప్పనిసరి డాక్యుమెంట్‌లు/పివోఏ (చిరునామా రుజువు)/ పోయి (గుర్తింపు రుజువు) యొక్క స్కాన్ చేసిన చిత్రాలను సబ్మిట్ చేయండి.
- వీడియో కాల్ ద్వారా ఐపివి (వ్యక్తిగత వెరిఫికేషన్) ప్రక్రియను పూర్తిచేయండి.
- డాక్యుమెంట్‌పై డిజిటల్‌గా సంతకం చేయండి.
- అకౌంట్ యాక్టివేట్ అవుతుంది.

**చిట్కాలు**

- సంతకం చేయడానికి ముందు అన్ని డాక్యుమెంట్‌లను మీరు చదివి అర్థం చేసుకున్నారని ధృవీకరించుకోండి.
- ఏదైనా ఖాళీ డాక్యుమెంట్ మీద సంతకం చేయవద్దు.
- ఖాతా ఓపెనింగ్ కిట్ అనుబంధంలో పేర్కొన్న చేయదగిన మరియు చేయకూడని వాటిని ఎల్లప్పుడూ రఫర్ చేయండి.
- మీ అకౌంట్‌లో లావాదేవీలకు సంబంధించి SMS మరియు ఇమెయిల్ అలర్ట్లను అందుకోవడానికి బ్యాంకు, డిపాజిటరీ పార్టిసిపెంట్ మరియు స్టాక్ బ్రోకర్‌తో మీ మొబైల్ నెంబరు మరియు ఇమెయిల్ చిరునామా రిజిస్టర్ అయ్యేలా ధృవీకరించుకోండి.

## బేసిక్ సర్వీసెస్ డీమ్యాట్ అకౌంట్ (బిఎస్‌డిఎ)

బేసిక్ సర్వీసెస్ డీమ్యాట్ అకౌంట్ (బిఎస్‌డిఎ):

బేసిక్ సర్వీసెస్ డీమ్యాట్ అకౌంట్ ఒక డీమ్యాట్ అకౌంట్ సదుపాయం, ఇది కేవలం ఒక డీమ్యాట్ అకౌంట్ ఉన్న(అన్ని డిపాజిటరీల వద్ద) మరియు ఏ సమయంలోనైనా హోల్డింగ్‌ల విలువ, నాన్-డెట్ సెక్యూరిటీలు (ఈక్విటీలు వంటివి) మరియు డెట్ సెక్యూరిటీల కొరకు తల రూ.౨ లక్షలు మించకుండాఉన్న వ్యక్తులకు ఇవ్వబడుతుంది.

బిఎస్‌డిఎ కొరకు వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు (ఎఎమ్‌సి) నిర్మాణం దిగువ పేర్కొన్న విధంగా ఉంటుంది:

| సెక్యూరిటీ టైప్ | హోల్డింగ్ యొక్క స్లాబ్ విలువ | ఛార్జీలు |
|---|---|---|
| నాన్-డెట్ సెక్యూరిటీస్ | రూ. ౫౦,౦౦౦/- వరకు | ఎఎమ్‌సి లేదు |
| | రూ. ౫౦,౦౦౧ నుంచి రూ. ౨,౦౦,౦౦౦/- | రూ. ౧౦౦/- వరకు |
| డెట్ సెక్యూరిటీస్ కొరకు | రూ. ౧,౦౦,౦౦౦/- వరకు | ఎఎమ్‌సి లేదు |
| | రూ. ౧,౦౦,౦౦౧ నుంచి రూ. ౨,౦౦,౦౦౦/- | రూ. ౧౦౦/- వరకు |

దీనికి సంబంధించి తాజా నిబంధనల కొరకు ఎస్ఈబిఐ లేదా సంబంధిత డిపాజిటరీ వెబ్‌సైట్‌ని దయచేసి చూడండి.

పైన పేర్కొన్న మూడు ఖాతాల కాంబినేషన్ (అంటే బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతా మరియు ట్రేడింగ్ ఖాతా) తరచుగా "3 ఇన్-౧" ఖాతాగా పేర్కొనబడుతుంది. పెట్టుబడిదారులు పైన పేర్కొన్న మూడు ఖాతాలను విభిన్న డిపాజిటరీ పార్టిసిపెంట్/బ్రోకర్/ఇనిస్టిట్యూషన్‌తో విడిగా తెరవవచ్చు లేదా వారు ఒకే డిపాజిట్‌దారుని భాగస్వామి/బ్రోకర్/సంస్థను సంప్రదించవచ్చు, వీరు మూడు ఖాతాలను కలిపి తెరిచే సదుపాయాన్ని కల్పిస్తారు.

ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్లు మరియు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ జాబితాను ఎస్ఈబిఐ అధికారిక వెబ్‌సైట్ (www.sebi.gov.in) లేదా సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు లేదా డిపాజిటరీల వెబ్‌సైట్‌ల నుంచి పొందవచ్చు.

## ౧౦

## పవర్ ఆఫ్ అటార్నీ




పవర్ ఆఫ్ అటార్నీ అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగిన డాక్యుమెంట్, ఎందుకంటే ఇది మీ అకౌంట్లు మరియు డబ్బుపై హక్కు మరియు యాక్సెస్ ని వేరే ఎవరికైనా ఇచ్చే అవకాశం కల్పిస్తుంది. సెక్యూరిటీస్ మార్కెట్ లో, క్లయింట్ స్టాక్ బ్రోకర్ మరియు/లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ పేరిట పవర్ ఆఫ్ అటార్నీ (పివోఏ) ని అమలుచేయడం ద్వారా అతడి డీమ్యాట్ మరియు బ్యాంక్ అకౌంట్‌ని ఆపరేట్ చేయడానికి మరియు షేర్ల డెలివరీ మరియు పే-ఇన్/చెల్లింపు/చెల్లింపు నిధులను అందించడానికి వారికి అధికారం ఇవ్వవచ్చు. ఎస్ఈబిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఒక నిర్దిష్ట పవర్ ఆఫ్ అటార్నీ (పివోఏ) స్టాక్ బ్రోకర్/డిపాజిటరీ పార్టిసిపెంట్ పేరిట క్లయింట్ ద్వారా అమలు చేయబడవచ్చు.

ఎస్ఈబిఐ మార్గదర్శకాల ప్రకారం, పవర్ ఆఫ్ అటార్నీపై సంతకం చేయడం, జారీ చేయడం తప్పనిసరి కాదు. పవర్ ఆఫ్ అటార్నీ సంతకం చేయడం పూర్తిగా ఐచ్ఛికం మరియు స్వచ్ఛందమైనది - పవర్ ఆఫ్ అటార్నీపై సంతకం చేయడం మీకు ఉపయోగకరంగా ఉంటుందని మీరు భావించినట్లయితే, మీరు సంతకం చేయవచ్చు. మీరు ఏ సమయంలోనైనా పవర్ ఆఫ్ అటార్నీని రద్దు చేయవచ్చు.

మీ ఖాతాలో పివోఏ కింద మీ ద్వారా అధికారం పొందినది కాకుండా ఏదైనా ఇతర కారణాలకు మీ స్టాక్ బ్రోకర్ ద్వారా ఏదైనా బదిలీ చేయబడినట్లయితే, మీరు వెంటనే ఈ విషయాన్ని మీ స్టాక్ బ్రోకర్ దృష్టికి తీసుకొని రావాలి. వారి నుంచి ఎలాంటి ప్రతిస్పందన అందనట్లయితే లేదా మీరు ప్రతిస్పందనతో సంతృప్తి చెందనట్లయితే, మీరు వెంటనే ఈ విషయాన్ని డిపాజిటరీ/ఎక్స్ఛేంజ్ దృష్టికి తీసుకెళ్లాలి.

స్టాక్ బ్రోకర్/డిపాజిటరీ పార్టిసిపెంట్ పేరిట మీరు పవర్ ఆఫ్ అటార్నీ (పివోఏ)ని అమలు చేయాలని అనుకున్నట్లయితే, సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌ల వద్ద లభ్యం అయ్యే ఎస్ఈబిఐ/స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు/డిపాజిటరీల ద్వారా జారీ చేసిన మార్గదర్శకాలను దయచేసి రిఫర్ చేయండి.

**మార్గదర్శకాలు**
https://www.sebi.gov.in/

## ౧౧

**నామినేషన్**

నామినేషన్ అనేది ఇన్వెస్టర్ ఒక వ్యక్తిని నామినేట్ చేసే సదుపాయం, పెట్టుబడిదారుడు మరణించినప్పుడు అతడు లేదా ఆమె డీమ్యాట్ అకౌంట్‌లలో ఉన్న సెక్యూరిటీలను లేదా (మ్యూచువల్ ఫండ్ యూనిట్‌లకు సంబంధించి) రిడంప్షన్ ప్రొసీడ్స్‌ను క్లెయిం చేసుకోవచ్చు.



## సెక్యూరిటీస్ మార్కెట్‌లో నేను ఎలా పెట్టుబడి

## ౧౨

**ప్రైమరీ మార్కెట్ ద్వారా పెట్టుబడి పెట్టడం**

జారీ చేసే కంపెనీ పబ్లిక్ ఆఫర్ ద్వారా సాధారణ ప్రజానీకం కొరకు షేర్‌లను జారీ చేసినప్పుడు, అవసరమైన దరఖాస్తు ఫారాన్ని సబ్మిట్ చేయడం ద్వారా మీరు షేర్‌ల కొరకు అప్లై చేయవచ్చు. సెక్యూరిటీల జారీ కొరకు, జారీ చేసే కంపెనీ కొన్ని నియమాలు, నిబంధనలు మొదలైనవి పాటించాలి. సిఫారసు చేసిన నియమనిబంధనలకు అనుగుణంగా షేర్లు కేటాయించబడతాయి. కేటాయించిన షేర్లు డిపితో నిర్వహించే దరఖాస్తుదారుడి డీమ్యాట్ ఖాతాలో జమ అవుతాయి. సెక్యూరిటీలను డీమ్యాట్ రూపంలో కేటాయించబడుతుంది, తదుపరి వాటిని భౌతిక షేర్లుగా మార్చేందుకు ఇన్వెస్టర్‌లకు అవకాశం ఉంటుంది. పబ్లిక్ ఇష్యూ ముగిసిన తరువాత, ఇష్యూ ముగిసిన ఆరు (౦౬) పనిదినాల్లోగా, కేటాయించబడ్డ షేర్లు గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్చేంజీల్లో జాబితా చేయబడతాయి, ఇక్కడ షేర్ల తదుపరి ట్రేడింగ్ జరుగుతుంది.



దయచేసి వీటిని గమనించండి:

తాజా ఎస్ఈబిఐ మార్గదర్శకాల ప్రకారం, షేర్ సర్టిఫికేట్‌లు వంటి సెక్యూరిటీలను భౌతిక లేదా డీమ్యాట్ రూపంలో ఉంచుకునేందుకు మీరు ఎంచుకోవచ్చు. అయితే, ఏప్రిల్ ౦౧, ౨౦౧౯ నుంచి డీమ్యాట్ రూపంలో ఉంటేనే సెక్యూరిటీలను బదిలీ చేయగలుగుతారు. అందువల్ల డీమ్యాట్ ఖాతా తెరిచి, అన్ని సెక్యూరిటీలను డీమ్యాట్

## ౧3

### ప్రైమరీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ప్రక్రియ

పబ్లిక్ ఆఫర్/ఇష్యూ సమయంలో దరఖాస్తు ఫారాన్ని నింపడం ద్వారా మరియు ప్రజలకు జారీ చేయడానికి పబ్లిష్ ఇష్యూ ఓపెన్‌గా ఉన్న సమయంలో రుసుము చెల్లించడం ద్వారా కంపెనీ నుంచి నేరుగా కంపెనీ యొక్క షేర్‌లను మీరు కొనుగోలు చేయవచ్చు. దరఖాస్తు ఫారంలో, మీరు మీ పేరు, చిరునామా, అప్లై చేసిన షేర్ల సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలు, షేర్‌లు క్రెడిట్ చేయాల్సిన డీమ్యాట్ ఖాతా మొదలైన వివరాలను నింపాలి.



ఆ ఐపివోలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్‌లు బ్లాక్ చేయబడ్డ అమౌంట్ ద్వారా మద్దతు ఇచ్చే అప్లికేషన్ (ఎఎస్‌బిఎ) ద్వారా మరియు యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ (యుపిఐ)ని పేమెంట్ మెకానిజం (బుక్‌లెట్‌లో తరువాత సవిస్తరంగా పేర్కొనబడింది) ఉపయోగించడం ద్వారా దరఖాస్తు చేయవచ్చు. తరువాత ఇన్వెస్టర్‌లు దరఖాస్తు ఫారాన్ని నింపి, వారి ప్రాధాన్యత ప్రకారం వారికి షేర్ల కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పెట్టుబడిదారుడు దరఖాస్తు చేసిన షేర్లకు డబ్బు, ఆ తర్వాత ఇన్వెస్టర్ బ్యాంకు ఖాతాలో బ్లాక్ అవుతుంది. ఇష్యూ ముగిసిన తరువాత ఒక ఐపివో లిస్టింగ్ ప్రక్రియ పూర్తి కావడానికి మొత్తం ఆరు (౦౬) పనిదినాలు పడుతుంది. షేర్లు జారీ అయిన ఇన్వెస్టర్‌లు, వారి డీమ్యాట్ ఖాతాలోనికి షేర్లను పొందుతారు, దానికి సంబంధించిన నిధులు వారి బ్యాంకు ఖాతా నుంచి డెబిట్ చేయబడతాయి. ఒకవేళ షేర్‌లు అలాట్ చేయనట్లయితే, దరఖాస్తు చేసిన ఇన్వెస్టర్ బ్యాంక్ ఖాతాలోని బ్లాక్ చేసిన నిధులు తదుపరి వినియోగం కొరకు విడుదల చేయబడతాయి.




సావధానంగా ఉండటం:

- కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టడానికి ముందు కంపెనీ ప్రాస్పెక్టస్/రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్/ఆఫర్ డాక్యుమెంట్‌ని జాగ్రత్తగా చదవండి.
- పబ్లిక్ ఇష్యూలో షేర్‌ల కొరకు దరఖాస్తు చేసేటప్పుడు షేర్ల ధర మరియు పరిమాణం గురించి జాగ్రత్తగా ఉండండి.
- షేర్ల కొరకు మీరు అప్లై చేసిన ధరని నోట్ చేసుకోండి.
- మార్కెట్ సెంటిమెంట్ల ఆధారంగా పెట్టుబడులు పెట్టవద్దు, కంపెనీ మరియు దాని ఆర్థిక స్థితి గురించి విశ్లేషించి, తెలివిగా పెట్టుబడి పెట్టండి.

## ౧౪

### బ్లాక్ చేయబడ్డ అకౌంట్ ద్వారా మద్దతు ఇచ్చే అప్లికేషన్ (ఎఎస్‌బిఎ)

ఇన్వెస్టర్‌లు ఇప్పుడు ఎఎస్‌బిఎ ద్వారా ఐపివో లో సెక్యూరిటీల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎఎస్‌బిఎలో, ఇన్వెస్టర్ అప్లై చేసిన షేర్ల ధర మేరకు డబ్బు బ్లాక్ చేయబడుతుంది, అయితే అలాట్‌మెంట్ వరకు అది మీ అకౌంట్‌లోనే ఉంటుంది. షేర్‌లు మొదలైన వాటిని కేటాయించిన తరువాత, మీ ఖాతా నుంచి అవసరమైన మొత్తం డెబిట్ చేయబడుతుంది. బ్లాక్ చేయబడ్డ మొత్తానికి వడ్డీని పొందడం కొనసాగుతుంది, అలాట్‌మెంట్ చేయనట్లయితే రీఫండ్ చేయాల్సిన అవసరం లేదు. అందువల్ల, ఐపివోలో దరఖాస్తు చేసుకోవడానికి వాస్తవంగా చెక్కును పంపడానికి బదులుగా, మీరు ఇప్పుడు కొన్ని బ్యాంకుల ద్వారా అందించబడే బ్లాక్ చేసిన అమౌంట్ ద్వారా మద్దతు ఇచ్చే అప్లికేషన్ (ఎఎస్‌బిఎ) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ బ్యాంకుల యొక్క జాబితా ఎస్ఈబిఐ వెబ్ సైట్‌పై లభ్యమవుతుంది. ఇన్వెస్టర్‌లు ఇప్పుడు యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (యుపిఐ)ను పేమెంట్ మెకానిజంగా ఉపయోగించి ఐపివోల్లో పెట్టుబడులు పెట్టవచ్చు. యుపిఐ ఉపయోగించి పెట్టుబడి పెట్టే ప్రక్రియ అనుబంధం-౪లో వివరించబడింది.



## ౧౫

### సెకండరీ మార్కెట్ ద్వారా పెట్టుబడి పెట్టడం

గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్ స్టాక్ బ్రోకర్ వద్ద మీరు ట్రేడింగ్/ బ్రోకింగ్ అకౌంట్ ప్రారంభించిన తరువాత, మీరు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో స్టాక్ బ్రోకర్ ద్వారా కంపెనీ షేర్లను కొనుగోలు చేయవచ్చు లేదా విక్రయించవచ్చు. బ్రోకర్ యొక్క వెబ్‌సైట్, మొబైల్ ట్రేడింగ్ యాప్, కాల్ & ట్రేడ్ ఫెసిలిటీ ఉపయోగించి ఫోన్ ద్వారా, బ్రోకర్ ఆఫీసును భౌతికంగా సందర్శించడం ద్వారా లేదా స్టాక్ బ్రోకర్‌ల అధీకృత వ్యక్తుల ద్వారా ఆన్లైన్ ట్రేడింగ్ అకౌంట్ ఉపయోగించి సెక్యూరిటీలను కొనుగోలు లేదా విక్రయం చేయడానికి ఆర్డర్ చేయవచ్చు.



ఆర్డర్ చెల్లింపు విధానం:




సావధానంగా ఉండటం:

- ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్ లేదా అధీకృత వ్యక్తి ద్వారా మాత్రమే షేర్ల కొనుగోలు లేదా అమ్మకం చేయాలి.
- సెకండరీ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసేటప్పుడు బ్రోకర్ వద్ద మీరు ఉంచిన ఆర్డర్‌ల రికార్డ్‌ని ఎప్పుడూ

## ౧౬

**ట్రేడింగ్ రోజులు, ట్రేడింగ్ మరియు సెటిల్మెంట్ సైకిల్**

స్టాక్ ఎక్స్చేంజ్‌లలో ట్రేడింగ్ వారంలో అన్ని రోజుల్లో జరుగుతుంది(శని, ఆదివారాలు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు ప్రకటించిన సెలవు దినాలు మినహా). షేర్లు కొనుగోలు చేసినట్లయితే, సంబంధిత సెటిల్‌మెంట్ కొరకు పే ఇన్ డేకు ముందు మీ స్టాక్ బ్రోకర్ బ్యాంకు అకౌంట్‌కు మీరు పేమెంట్ చేయాల్సి ఉంటుంది(మీ పర్చేజ్ ఆర్డర్ విజయవంతంగా అమలు చేయబడినట్లుగా బ్రోకర్ నుంచి ధృవీకరణ అందుకున్న వెంటనే) ఇదేవిధంగా, షేర్ల అమ్మకం విషయంలో, సంబంధిత సెటిల్‌మెంట్ కొరకు పే ఇన్ డేకు ముందు బ్రోకర్ డీమ్యాట్ అకౌంట్‌కు మీరు షేర్లను డెలివరీ చేయాల్సి ఉంటుంది.



పే-ఇన్ డే మరియు పే-అవుట్ డే అంటే ఏమిటి? పే ఇన్ డే అనేది బ్రోకర్లు ఎక్స్ఛేంజ్ యొక్క క్లియరింగ్ కార్పొరేషన్ కు చెల్లింపులు చేసే లేదా సెక్యూరిటీలను డెలివరీ చేసే రోజు. పే అవుట్ డే అనేది బ్రోకర్‌కు క్లియరింగ్ కార్పొరేషన్ పేమెంట్ లేదా సెక్యూరిటీలను డెలివరీ చేసే రోజు. ఏప్రిల్ ౦౧, ౨౦౦౩ నుంచి టి+౨ రోలింగ్ సెటిల్‌మెంట్ ఆధారంగా సెటిల్‌మెంట్ సైకిల్ ఉంటుంది. (టి అంటే ట్రేడ్ రోజు అని అర్థం). ఉదాహరణకు, ఒక సోమవారం నాడు అమలు చేసిన ట్రేడ్‌లు సాధారణంగా తదుపరి బుధవారం నాడు సెటిల్ చేయబడతాయి

(ట్రేడ్ తేదీ నుంచి ౨ పనిదినాలు పరిగణించబడతాయి). ఫండ్‌లు మరియు సెక్యూరిటీల పే ఇన్ మరియు పే అవుట్లు టి+౨ రోజు నాడు నిర్వహించబడేలా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు ధృవీకరిస్తాయి.

ఫండ్స్/సెక్యూరిటీస్ యొక్క పే-ఇన్ బ్రోకర్‌ల అకౌంట్ నుంచి ఎక్స్ఛేంజీ అకౌంట్‌కు ఫండ్స్/సెక్యూరిటీల బదిలీని తెలియజేస్తాయి.

పే-అవుట్: ఫండ్‌లు/సెక్యూరిటీల పే అవుట్ అంటే, ఎక్స్ఛేంజ్ అకౌంట్ నుంచి బ్రోకర్ అకౌంట్‌కు నిధులు/సెక్యూరిటీలను బదిలీ చేయడం.

సావధానంగా ఉండటం:

- ట్రేడ్ సెటిల్మెంట్ సైకిల్ పే ఇన్ తేదీకి ముందు, మీ బ్యాంకు/డీమ్యాట్ అకౌంట్‌లో మీరు తగిన నిధులు/సెక్యూరిటీలను కలిగి ఉన్నట్లుగా ధృవీకరించుకోండి.
- సెటిల్మెంట్ కొరకు తగినంత నిధులు లేదా సెక్యూరిటీలు లభ్యం కానట్లయితే, పెనాల్టీ విధించడం మరియు ఇన్వెస్టర్‌కు మరింత నష్టానికి దారితీయవచ్చు.

## ౦౨

### కాంట్రాక్ట్ నోట్

స్టాక్ బ్రోకర్ ద్వారా చేసిన ట్రేడ్‌కు కాంట్రాక్ట్ నోట్ సాక్ష్యంగా ఉంటుంది. ఇది ఒక లీగల్ డాక్యుమెంట్, దీనిలో సెక్యూరిటీలు కొనుగోలు/అమ్మడం, ట్రేడింగ్ చేసిన ధర, ట్రేడ్ సమయం, బ్రోకరేజీ మొదలైన లావాదేవీల వివరాలు ఉంటాయి. కాంట్రాక్ట్ నోట్‌లను భౌతిక రూపంలో లేదా ఎలక్ట్రానిక్ రూపంలో జారీ చేయవచ్చు. ఒకవేళ మీరు ఎలక్ట్రానిక్ కాంట్రాక్ట్ నోట్ ఎంచుకున్నట్లయితే, మీ ఇమెయిల్ ఐడి వివరాలతో పాటుగా స్టాక్ బ్రోకర్‌కు నిర్దిష్ట ఆథరైజేషన్ ఇవ్వాలి. అటువంటి ఎలక్ట్రానిక్ కాంట్రాక్ట్ నోట్‌లు డిజిటల్‌గా సంతకం చేయాలి, ఎన్‌క్రిప్ట్ చేయాలి మరియు ట్యాంపర్ చేయలేరు. అటువంటి కాంట్రాక్ట్ నోట్‌లను



భవిష్యత్తు రిఫరెన్స్ కొరకు ఇన్వెస్టర్ సంరక్షించాలి. మరీ ముఖ్యంగా తరువాత ఏదైనా వివాదం తలెత్తినట్లయితే, వీటికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది.

సావధానంగా ఉండటం:

- ట్రేడ్ అమలు చేసిన ౨౪ గంటల్లోగా స్టాక్ బ్రోకర్ ద్వారా కాంట్రాక్ట్ నోట్ జారీ చేయబడుతుంది. కాంట్రాక్ట్ నోట్‌లో ఏదైనా తేడా ఉన్నట్లయితే, ఇన్వెస్టర్ వెంటనే స్టాక్ బ్రోకర్ దృష్టికి తీసుకెళ్లాలి.
- మార్కెట్‌లో ఆర్డర్‌లు ఉంచేటప్పుడు, మీ రికార్డులను ఎల్లప్పుడూ కాంట్రాక్ట్ నోట్‌లో పేర్కొనబడ్డ వివరాలతో క్రాస్ చెక్ చేయండి. ఏదైనా తేడా ఉన్నట్లయితే, వెంటనే మీ బ్రోకర్‌ని సంప్రదించండి.

క్లయింట్ ఆర్డర్ రికార్డ్:

క్లయింట్‌ఆర్డర్‌ని ఉంచిన సాక్ష్యాన్ని నిల్వచేసిన తరువాత మాత్రమే స్టాక్ బ్రోకర్‌లు క్లయింట్‌ల ట్రేడ్‌లను అమలు చేయాల్సి ఉంటుంది, ఈ సాక్ష్యాలు ఈ రూపాలలో ఉండవచ్చు:



- క్లయింట్ ద్వారా రాతపూర్వక మరియు సంతకం చేయబడ్డ భౌతిక రికార్డ్
- టెలిఫోన్ రికార్డింగ్,
- అధీకృత ఇమెయిల్ ఐడి నుంచి ఇమెయిల్,
- ఇంటర్నెట్ లావాదేవీల లాగ్,
- మొబైల్ ఫోన్ ల ద్వారా సందేశాల రికార్డ్,
- ఏదైనా ఇతర చట్టబద్ధంగా ధృవీకరించదగ్గ రికార్డ్.

## ౧౮

### ఇన్వెస్టర్‌లకు ఎస్ఎమ్ఎస్ మరియు ఇమెయిల్ అలర్ట్‌లు

ఇన్వెస్టర్‌లు ఎస్ఎమ్ఎస్ మరియు ఇమెయిల్ అలర్ట్‌లను ఎంచుకోవచ్చు, దీని ద్వారా వారు తమ ట్రేడింగ్ మరియు డీమ్యాట్ అకౌంట్‌లో జరిగే ఏదైనా ట్రేడింగ్/లావాదేవీ కార్యకలాపంకు సంబంధించి ఉచితంగా ఎస్ఎంఎస్ మరియు ఇమెయిల్ అలర్ట్‌లను పొందుతారు. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవడానికి, ఇన్వెస్టర్‌లు తమ మొబైల్ నెంబర్లు మరియు ఇమెయిల్ ఐడిలను తమ స్టాక్ బ్రోకర్‌లు మరియు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసే విధంగా ధృవీకరించుకోవాలి.



## ౧౯

### రన్నింగ్ అకౌంట్ ఆథరైజేషన్

సాధారణంగా, ఒక బ్రోకర్ ద్వారా లావాదేవీ (కొనుగోలు/అమ్మకం) సెటిల్మెంట్ ఫండ్ లు/సెక్యూరిటీల చెల్లింపు తరువాత ౨౪ గంటల్లోగా చేయాలి. అయితే, మీరు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో షేర్లలో క్రమం తప్పకుండా ట్రేడింగ్ చేసినట్లయితే, రన్నింగ్ అకౌంట్ నిర్వహించేందుకు స్టాక్ బ్రోకర్‌కు మీరు ప్రత్యేకంగా అధికారం ఇవ్వవచ్చు, తద్వారా మీ షేర్లు లేదా నిధులు స్టాక్ బ్రోకర్‌తో ప్రత్యేక ఖాతాలో ఉంచబడతాయి.
రన్నింగ్ అకౌంట్ సెక్యూరిటీల్లో లావాదేవీలను సులభతరం చేస్తుంది, తద్వారా స్టాక్ బ్రోకర్‌తో రన్నింగ్ అకౌంట్‌లో ఉంచిన షేర్లు లేదా ఫండ్స్ భవిష్యత్తు లావాదేవీల సెటిల్‌మెంట్ బాధ్యతలకు సర్దుబాటు చేయబడతాయి.




రన్నింగ్ అకౌంట్ ఆథరైజేషన్ అనేది స్వచ్ఛందమైనది, సెక్యూరిటీలను తరచుగా కొనుగోలు చేసే మరియు విక్రయించే ఇన్వెస్టర్‌లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రన్నింగ్ అకౌంట్ ఆథరైజేషన్‌కు తేదీ ఉండాలి మరియు ఏ సమయంలోనైనా రద్దు చేయబడుతుంది. ఫండ్స్ మరియు సెక్యూరిటీల వాస్తవ సెటిల్‌మెంట్ ఇన్వెస్టర్‌లు (క్లయింట్) ఎంచుకున్నట్లుగా కనీసం ౩౦ రోజులు/౯౦ రోజులకు ఒక్కసారి బ్రోకర్ ద్వారా చేయబడతాయి.

## ౨౦

### ట్రేడ్ వెరిఫికేషన్

ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌ల పై ట్రేడ్ వెరిఫికేషన్ మాడ్యూల్ అనేది మీ అకౌంట్‌లో అమలు చేసిన ట్రేడ్‌లను వెరిఫై చేయడానికి అత్యంత సరళమైన టూల్. ట్రేడ్ ల పై డేటా టి+౧ రోజు నాడు లభ్యమవుతుంది.



## ౨౧

### మార్జిన్ మనీ అంటే ఏమిటి?



మార్జిన్ మనీని ఎక్స్ఛేంజీలు/క్లియరింగ్ కార్పొరేషన్‌లు సిఫారసు చేస్తాయి, బ్రోకర్ల ద్వారా ఇన్వెస్టర్ తరఫున ట్రేడ్ చేయడానికి ముందు వారి నుంచి వసూలు చేయబడుతుంది. ట్రేడ్‌ల కొనుగోలుకు నిధులు చెల్లించకపోవడం లేదా ఇన్వెస్టర్ ద్వారా సెక్యూరిటీలను విక్రయించడానికి సెక్యూరిటీలను అందించకపోవడం వంటి రిస్క్‌ని తగ్గించడానికి మార్జిన్ మనీ సేకరించబడుతుంది. మార్జిన్‌ని నగదు లేదా సెక్యూరిటీలు లేదా నగదు సమానమైన రూపంలో అంటే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ గ్యారెంటీ, మ్యూచువల్ ఫండ్స్ యూనిట్‌లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, ట్రెజరీ బిల్లులను డీమ్యాట్ రూపంలో అందించవచ్చు.

సెప్టెంబర్ ౦౧, ౨౦౨౦ నుంచి ఇన్వెస్టర్‌లు (క్లయింట్)మార్జిన్ మనీని కేవలం 'సెక్యూరిటీస్' రూపంలో స్టాక్ బ్రోకర్ యొక్క ప్రత్యేకంగా రూపొందించబడ్డ డీమ్యాట్ అకౌంట్ పేరిట సెక్యూరిటీలను తనఖా పెట్టడం ద్వారా అందించవచ్చు. ముందస్తుగా పే-ఇన్: ఇన్వెస్టర్ మార్జిన్ చెల్లింపు నుంచి మినహాయింపు పొందాలనుకుంటే, ఇన్వెస్టర్ "ముందస్తు పే-ఇన్"సదుపాయాన్ని ఉపయోగించవచ్చు, ఇందులో ఫండ్‌లు చెల్లించడం/షేర్ల పంపిణీని బ్రోకర్‌కు చెల్లింపు తేదీ లేదా బ్రోకర్ ద్వారా పేర్కొనబడ్డ సమయం/తేదీ ప్రకారంగా చేయబడుతుంది.

## ౨౨

### స్టాక్ బ్రోకర్ మరియు డిపాజిటరీ పార్టిసిపంట్స్ నుంచి అకౌంట్ స్టేట్‌మెంట్



మీరు చేసిన లావాదేవీలకు సంబంధించి బ్రోకర్‌లు మరియు డిపాజిటరీల నుంచి రెగ్యులర్‌గా నెలవారీ రిపోర్ట్, త్రైమాసిక రిపోర్ట్ మొదలైన రిపోర్టులను ఉచితంగా అందుకోవడానికి మీరు అర్హులు. డిపాజిటరీలు మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలు, మీ అకౌంట్‌లలో లావాదేవీలకు సంబంధించి మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబరు లేదా ఇమెయిల్ ఐడి కు సమాచారం అందిస్తాయి.

మీకు సందేశం అర్థం కానట్లయితే, మార్గదర్శనం కొరకు బ్యాంకు, డిపాజిటరీ, డిపాజిటరీ పార్టిసిపెంట్, మీ స్టాక్ ఎక్స్ఛేంజ్, బ్రోకర్, లేదా ఎస్ఈబిఐ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్‌కు కాల్ చేయండి. మీ కాంటాక్ట్ వివరాలను ఎల్లప్పుడూ ఇంటర్‌మీడియరీల వద్ద అప్‌డేట్ చేయండి, తద్వారా మీరు అలర్ట్‌లు మరియు అకౌంట్ స్టేట్‌మెంట్‌లను సకాలంలో అందుకుంటారు. ఒకవేళ మీరు అటువంటి రిపోర్ట్‌ని అందుకోనట్లయితే, సంబంధిత సంస్థలకు మీరు ఈ విషయాన్ని తెలియజేయాలి.

ప్రతి సంవత్సరం మార్చి ౩౧వ తేదీ నాటికి మీ స్టాక్ బ్రోకర్ నుంచి ఫండ్స్ మరియు సెక్యూరిటీల బ్యాలెన్స్ స్టేట్ మెంట్‌ని అందుకోవడానికి మీరు అర్హులు.

# ౨౩

## కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ (సిఎఎస్)

కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ (సిఎఎస్) సింగిల్/కంబైన్డ్ అకౌంట్ స్టేట్‌మెంట్, ఇది ఇన్వెస్టర్ ద్వారా అన్ని మ్యూచువల్ ఫండ్‌ల్లో చేసిన లావాదేవీల వివరాలను మరియు డీమ్యాట్ అకౌంట్(లు)లో ఉన్న ఇతర సెక్యూరిటీల వివరాలను తెలియజేస్తుంది. మీ సిఎఎస్ పొందడం కొరకు, మీ స్టాక్ బ్రోకర్/ డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో మీరు మీ పాన్ కార్డు నెంబరును అప్‌డేట్ చేయాలి.



# ౨౪

## డెరివేటివ్స్ మార్కెట్

డెరివేటివ్‌లు అనేవి మౌలికమైన సెక్యూరిటీ లేదా ఫైనాన్షియల్ ఇనుస్ట్రుమెంట్ నుంచి వాటి విలువను పొందగలిగే ఫైనాన్షియల్ ఇనుస్ట్రుమెంట్‌లను తెలియజేస్తుంది. మౌలిక ప్రొడక్ట్‌లు ఈక్విటీ, కమాడిటీ, కరెన్సీ మొదలైనవి కావచ్చు.

ఇన్వెస్టర్‌లు తమ పొజిషన్ కి ప్రతిరక్షగా(హెడ్జ్) మరియు ధర ప్రమాదాన్ని కనిష్టం చేయడానికి డెరివేటివ్స్‌ని ప్రధానంగా ఉపయోగిస్తారు. హెడ్జింగ్ ప్రాథమికంగా రిస్క్ మేనేజ్మెంట్ వ్యూహం, దీనిలో ఇన్వెస్టర్‌లు ఏదైనా ప్రతికూల ధర కదలికల ప్రమాదాన్ని ఆఫ్‌సెట్ చేయడానికి వ్యూహాత్మకంగా ఇనుస్ట్రుమెంట్‌లలో పెట్టుబడి పెడతారు.



డెరివేటివ్స్‌ల్లో హెడ్జర్‌లు, స్పెక్యులేటర్‌లు మరియు ఆర్బిట్రజర్‌లు వంటి వారు పాల్గొనవచ్చు, వారు విభిన్న సందర్భాల్లో విభిన్న పాత్రలు పోషించవచ్చు.
ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్, లేదా సాధారణంగా ఎఫ్&ఓ సెగ్మెంట్‌గా పిలవబడే ఇది, సెక్యూరిటీస్ మార్కెట్ యొక్క డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ఒక ముఖ్యమైన భాగం. ఫ్యూచర్స్ మరియు ఆప్షన్‌లు రెండు విభిన్న రకాలైన డెరివేటివ్‌లు.
ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ అనేది ఒక మౌలిక ఉత్పత్తిని భవిష్యత్తు తేదీ నాడు ముందస్తుగా నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం లేదా అమ్మడం కొరకు స్టాండర్డైజ్ చేయబడ్డ ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ కాంట్రాక్ట్.

ఆప్షన్స్ కాంట్రాక్ట్ అనేది ఫైనాన్షియల్ ఇనుస్ట్రుమెంట్‌ని తెలియజేస్తుంది, ఇది కొనుగోలుదారుడికి ఆప్షన్ హక్కును ఇస్తుంది, అయితే ముందస్తుగా నిర్ణయించిన తేదీ మరియు ధర కి ఆప్షన్‌ని అమలు చేయాల్సిన బాధ్యత ఉండదు. కాల్ ఆప్షన్ మౌలిక సెక్యూరిటీని కొనుగోలు చేసే హక్కును, అలానే పుట్ ఆప్షన్ మౌలిక సెక్యూరిటీని విక్రయించే హక్కును ఇస్తుంది. ఇన్వెస్టర్‌లు ఆప్షన్‌ల కాంట్రాక్ట్‌ని కొనుగోలు చేసినప్పుడు వారి వద్ద నుంచి ప్రీమియం ఛార్జ్ చేయబడుతుంది.

డెరివేటివ్‌లు అధిక రిస్క్ ప్రొడక్ట్‌లు, వీటిని ప్రధానంగా హెడ్జింగ్ ప్రయోజనాల కొరకు ఉపయోగిస్తారనే విషయాన్ని దయచేసి గమనించండి. ఇది రిటైల్ ఇన్వెస్టర్‌లకు సిఫారసు చేయబడదు.

## మ్యూచువల్ ఫండ్స్ మరియు ఈటిఎఫ్‌లు

# ౨౫

### మ్యూచువల్ ఫండ్స్

మ్యూచువల్ ఫండ్ అనేక మంది ఇన్వెస్టర్‌ల నుండి డబ్బును పూల్ చేసి, స్టాక్‌లు, బాండ్లు, స్వల్పకాలిక మనీ మార్కెట్ ఇనుస్ట్రుమెంట్‌లు, ఇతర సెక్యూరిటీలు లేదా ఆస్తులు లేదా ఈ పెట్టుబడుల కొన్ని కాంబినేషన్‌ల్లో డబ్బును పెట్టుబడి పెడుతుంది. మ్యూచువల్ ఫండ్స్ ఏదైనా పథకాన్ని ప్రారంభించే ముందు ఎస్ఈబిఐ వద్ద రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ పథకం లక్ష్యాల ఆధారంగా మ్యూచువల్ ఫండ్‌ని వివిధ కేటగిరీలుగా వర్గీకరించవచ్చు. వివిధ రకాల ఇన్వెస్టర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్కీంలు రూపొందించబడ్డాయి - రిస్క్ అవెర్స్ ఇన్వెస్టర్‌లు (ప్రాథమికంగా అధిక రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడని సంప్రదాయ ఇన్వెస్టర్‌లు), మాడరేట్ ఇన్వెస్టర్‌లు (కొంత రిస్క్ తీసుకోగల ఇన్వెస్టర్‌లు) మరియు అగ్రెస్సివ్ ఇన్వెస్టర్‌లు (అధిక రిటర్న్‌లు కోసం అధిక రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడే ఇన్వెస్టర్‌లు)



మ్యూచువల్ ఫండ్స్ యొక్క వర్గీకరణ: మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు స్థూలంగా ఐదు రకాల స్కీంలుగా వర్గీకరించబడ్డాయి:

- ఈక్విటీ స్కీంలు: ఈ మ్యూచువల్ ఫండ్స్ ప్రధానంగా స్టాక్స్/ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తాయి.
- డెట్ స్కీంలు: ఈ మ్యూచువల్ ఫండ్‌లు ప్రధానంగా బాండ్‌లు మరియు ట్రెజరీ బిల్లులు వంటి స్థిర ఆదాయ సెక్యూరిటీల్లో పెట్టుబడి పెడతాయి.
- హైబ్రిడ్ స్కీంలు: ఈక్విటీలు, స్థిర ఆదాయం, నగదు మొదలైన రెండు లేదా అంతకంటే ఎక్కువ అసెట్ క్లాస్‌ల్లో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్.
- పరిష్కార ఆధారిత స్కీంలు: రిటైర్మెంట్ మరియు చైల్డ్ ప్లానింగ్ మొదలైన వ్యక్తుల లక్ష్యాలకు అనుగుణంగా ఇన్వెస్ట్మెంట్స్ చేసే మ్యూచువల్ ఫండ్ పథకాలు.
- ఇతర స్కీంలు: ఇండెక్స్ ఫండ్స్, సెక్టారల్ ఫండ్స్ మొదలైన అన్ని ఇతర స్కీంలు.

## ౨౬

### మ్యూచ్‌వల్ ఫండ్స్‌లో ఎలా పెట్టుబడి పెట్టాలి?

మ్యూచువల్ ఫండ్లు సాధారణంగా కొత్త పథకాలు ప్రారంభించే తేదీని వార్తాపత్రికల్లో ప్రకటనల ద్వారా తెలియజేస్తాయి. అవసరమైన సమాచారం మరియు దరఖాస్తు ఫారాల కొరకు దేశవ్యాప్తంగా విస్తరించిన మ్యూచువల్ ఫండ్స్ ఏజెంట్లు మరియు డిస్ట్రిబ్యూటర్‌లను కూడా పెట్టుబడిదారులు సంప్రదించవచ్చు. మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేటప్పుడు, ఇన్వెస్టర్లు ముందుగా తమ కెవైసి (కెవైసి) ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇన్వెస్టర్ ఫండ్ యొక్క బ్రాంచీ లేదా రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద భౌతిక కెవైసిని చేయవచ్చు. ప్రత్యామ్నాయంగా, ఒక వ్యక్తి తన ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు నెంబరును ఉపయోగించి కూడా ఈ-కెవైసి చేయవచ్చు.

కెవైసి ప్రక్రియ పూర్తయిన తరువాత, ఇన్వెస్టర్ తాను పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్న పథకంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. రిస్క్ భరించే సామర్థ్యం మరియు ఆర్థిక లక్ష్యాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకోబడుతుంది. ఇన్వెస్టర్ మ్యూచువల్ ఫండ్ పథకాన్ని షార్ట్ లిస్ట్ చేసినప్పుడు, ఆ సంబంధిత పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దరఖాస్తు ఫారాలను నింపాల్సి ఉంటుంది. అటువంటి సేవలను అందించే ఏజెంట్లు మరియు డిస్ట్రిబ్యూటర్‌ల ద్వారా లేదా నేరుగా ద్వారా మ్యూచువల్ ఫండ్‌ల ఫారాలను డిపాజిట్ చేయవచ్చు. దరఖాస్తు ఫారాన్ని నింపేటప్పుడు, ఇన్వెస్టర్ తన పేరు, చిరునామా, దరఖాస్తు చేసుకున్న యూనిట్‌ల సంఖ్య మరియు దరఖాస్తు ఫారంలో అవసరమైన ఇతర సమాచారాన్ని స్పష్టంగా పేర్కొనాలి. డివిడెండ్ లేదా తిరిగి కొనుగోలు చేయడానికి సంబంధించి తరువాత తేదీలో మ్యూచువల్ ఫండ్ ద్వారా జారీ చేసే ఏదైనా చెక్కు/డ్రాఫ్ట్‌ని మోసపూరితంగా క్యాష్ చేసుకోకుండా ఉండటానికి అతడు విధిగా తన బ్యాంకు అకౌంట్ నెంబరును ఇవ్వాలి. ఆ తర్వాత తేదీలో అడ్రస్, బ్యాంక్ అకౌంట్ నెంబరు తదితర వాటిలో మార్పులు ఏవైనా ఉంటే వెంటనే మ్యూచువల్ ఫండ్ కు సమాచారం అందించాలి. ఇన్వెస్టర్‌లకు పెట్టుబడి ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి, మ్యూచువల్ ఫండ్స్ ఏకమొత్తం పెట్టుబడికి అదనంగా దిగువ ఆప్షన్‌లను అందిస్తాయి:

- సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు: నిర్ణీత కాలవ్యవధిలో నిర్ధిష్ట పథకంలో ఫిక్స్‌డ్ మొత్తాలను పెట్టుబడి పెట్టే సదుపాయం.
- సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్‌లు: నిర్ణీత కాలవ్యవధిలో నిర్ధిష్ట స్కీం నుంచి ఫిక్స్‌డ్ మొత్తాలను విత్డ్రా చేసుకునే సదుపాయం.
- సిస్టమాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్‌లు: ఒక పథకం నుంచి మరో పథకానికి నిధులను నియత విరామాల్లో బదిలీ చేసే సదుపాయం.

## ౧౭

### మ్యూచువల్ ఫండ్స్ ప్రొడక్ట్ లేబులింగ్



ఎస్ఈబిఐ మార్గదర్శకాల ప్రకారంగా, రిస్క్ స్థాయికి అనుగుణంగా మ్యూచువల్ ఫండ్ స్కీంలను లేబుల్ చేయాలి మరియు రిస్క్-ఓ మీటర్ పై దీనిని చిత్రీకరించాల్సి ఉంటుంది. రిస్క్‌కు సంబంధించిన విభిన్న లేబుల్స్‌తో రిస్క్-ఓ-మీటర్ దిగువ పేర్కొన్న విధంగా చిత్రీకరించబడుతుంది:

- తక్కువ: అసలుకు తక్కువ ప్రమాదం ఉంటుంది
- తక్కువ నుంచి ఒక మాదిరి అసలుకు ఒక మాదిరి తక్కువ రిస్క్ ఉంటుంది
- ఒక మాదిరి: అసలుకు ఒక మాదిరి రిస్క్ ఉంటుంది
- ఒక మాదిరి నుంచి అత్యధికం: అసలుకు ఒక మాదిరి అధిక రిస్క్ ఉండటం
- ఎక్కువ: అసలుకు అధిక రిస్క్ ఉండటం
- చాలా అధికం: అసలుకు చాలా అధికంగా రిస్క్ ఉండటం

- రిస్క్-ఓ మీటర్ ను నెలవారీగా మదింపు చేస్తారు.

- మ్యూచువల్ ఫండ్స్/ఎఎమ్‌సిలు రిస్క్-ఓ-మీటర్ తో పాటు వారి అన్ని స్కీంల కొరకు పోర్ట్ఫోలియో ని సంబంధిత వెబ్‌సైట్‌లు మరియు ఎఎమ్ఎఫ్ఐ వెబ్సైట్‌లో ప్రతి నెలా చివరి ౧౦ రోజుల్లోగా వెల్లడించాలి.

ఒక నిర్దిష్ట పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఏజెంట్లు/డిస్ట్రిబ్యూటర్‌లు ఇచ్చే కమిషన్/గిఫ్ట్‌ల కారణంగా ఇన్వెస్టర్‌లు సంయమం కోల్పోవరాదు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ ట్రాక్ రికార్డ్‌ను పరిగణనలోకి తీసుకొని, వారు విధిగా నిర్మాణాత్మక మరియు వివేచనాత్మక నిర్ణయాలు తీసుకోవాలి.

## ౨౮

## ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లు (ఈటిఎఫ్)




ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటిఎఫ్) ఇండెక్స్, కమాడిటీ, బాండ్లు లేదా ఇండెక్స్ ఫండ్ వంటి అసెట్ బాస్కెట్‌ని ట్రాక్ చేసే సెక్యూరిటీ, ఇది సెక్యూరిటీస్ మార్కెట్‌లో ట్రేడ్ చేయబడుతుంది. సరళమైన మాటల్లో చెప్పాలంటే, ఈటిఎఫ్లు సెన్సెక్స్, నిఫ్టీ వంటి సూచీలను ట్రాక్ చేసే ఫండ్స్. మీరు ఈటిఎఫ్ యూనిట్‌లను కొనుగోలు చేసినప్పుడు, మీరు వాస్తవానికి ఇండెక్స్ పనితీరును ట్రాక్ చేసే పోర్ట్ఫోలియో యూనిట్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఈటిఎఫ్లు వారు ట్రాక్ చేసే సూచిక పనితీరును ప్రతిబింబిస్తాయి.

రెగ్యులర్ మ్యూచువల్ ఫండ్స్ మాదిరిగా కాకుండా, ఈటిఎఫ్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో మామూలు స్టాక్ వలే ట్రేడ్ చేయబడతాయి, మార్కెట్‌లో ట్రేడింగ్‌కు అనుగుణంగా ఈటిఎఫ్ ధరలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఈటిఎఫ్ యొక్క ట్రేడింగ్ విలువ అది ప్రాతినిధ్యం వహించే మూలాధారమైన అసెట్‌ల యొక్క నికర అసెట్ వాల్యూ పై ఆధారపడి ఉంటుంది. ఈటిఎఫ్లకు సాధారణంగా, మ్యూచువల్ ఫండ్ స్కీంల కంటే రోజువారీ లిక్విడిటీ ఎక్కువగా మరియు ఫీజులు తక్కువగా ఉంటాయి.

# ౨౯

## ఎస్ఈబిఐ ఫిర్యాదుల క్లేశ నివృత్తి సిస్టమ్ (స్కోర్స్)

సెక్యూరిటీల మార్కెట్‌కు సంబంధించి ఏదైనా ఫిర్యాదు ఉన్నట్లయితే, మీరు మొదట సంబంధిత ఇంటర్‌మీడియరీ లేదా కంపెనీని సంప్రదించవచ్చు. సంబంధిత మధ్యవర్తి లేదా కంపెనీ మీ ఫిర్యాదును పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తుంది. ఒకవేళ గ్రీవియెన్స్ పరిష్కరించనట్లయితే, మీ స్టాక్ బ్రోకర్ లేదా లిస్టెడ్ కంపెనీకి విరుద్ధంగా మీరు సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ లేదా డిపాజిటరీని సంప్రదించవచ్చు.

మీరు పరిష్కారంతో సంతృప్తి చెందనట్లయితే, స్కోర్స్ (ఎస్ఈబిఐ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) అని పిలవబడే వెబ్ ఆధారిత కేంద్రీకృత ఫిర్యాదుల పరిష్కారం ద్వారా మీరు ఎస్ఈబిఐకి ఫిర్యాదు చేయవచ్చు. స్కోర్స్ పోర్టల్ యొక్క చిరునామా http://scores.gov.in ఇన్వెస్టర్‌లు ఆండ్రాయిడ్, ఐవోఎస్ ప్లాట్ ఫారాలపై అందుబాటులో ఉండే స్కోర్స్. మొబైల్ యాప్ ఉపయోగించి కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు. స్కోర్స్ గురించి మరింత తెలుసుకోవడానికి, మీరు ఎస్ఈబిఐ టోల్ ఫ్రీ నెంబర్లుకు కాల్ చేయవచ్చు - ౧౮౦౦ ౨౨ ౭౫౭౫, ౧౮౦౦ ౨౬౬ ౭౫౭౫. స్కోర్స్ ఆన్‌లైన్‌లో, ఎప్పుడైనా మరియు ఎక్కడ నుంచి అయినా మీరు ఫిర్యాదు చేయడానికి, ఫిర్యాదు(లు) పరిష్కార స్థితిని ఫాలోఅప్ చేయడానికి, ట్రాక్ చేయడానికి మీకు అవకాశం కల్పిస్తుంది.




# 30

## స్టాక్ ఎక్స్చేంజ్ ఇన్వెస్టర్ సర్వీసెస్ సెల్

ఇన్వెస్టర్ సర్వీసెస్ సెల్స్ ఇన్వెస్టర్‌ల సందేహాలను తీర్చడంస ద్వారా, ఇన్వెస్టర్ ఫిర్యాదులను పరిష్కరించడం ద్వారా మరియు వివాదాల క్వాసీ-జ్యూడిషియల్ సెటిల్‌మెంట్ కొరకు మధ్యవర్తిత్వ యంత్రాంగాన్ని అందించడం ద్వారా ఇన్వెస్టర్‌ల అవసరాలను తీరుస్తుంది.



స్టాక్ ఎక్స్చేంజ్‌లు ఎన్ఎస్ఈ వద్ద ఇన్వెస్టర్ గ్రీవియన్స్ రిజల్యూషన్ ప్యానెల్ (ఐజిఆర్‌పి) మరియు బిఎస్ఈ లిమిటెడ్ మరియు ఎమ్ఎస్ఈ వద్ద ఇన్వెస్టర్ గ్రీవియన్స్ రీడ్రెస్సల్ కమిటీ (ఐజిఆర్‌పి) ద్వారా ఇన్వెస్టర్‌ల క్లేశనివృత్తిని సులభతరం చేస్తాయి.

ఇన్వెస్టర్‌లకు వారి సమస్యలను పరిష్కరించడంలో సౌలభ్యం కొరకు, ఈ ఎక్స్చేంజ్‌లకు దేశవ్యాప్తంగా విస్తరించిన వివిధ ప్రాంతాల్లో ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్‌లు ఉన్నాయి. ఈ కేంద్రాల సవిస్తర జాబితాలు ఈ ఎక్స్చేంజ్‌లలో వెబ్ సైట్‌ల్లో లభ్యమవుతాయి.

# ౩౦

## మధ్యవర్తిత్వ యంత్రాంగం

మధ్యవర్తిత్వం అనేది స్టాక్ బ్రోకర్ మరియు ఇన్వెస్టర్ మధ్య వివాదాలను పరిష్కరించే ఒక అర్హత కలిగిన-న్యాయ ప్రక్రియను తెలియజేస్తుంది. ఫిర్యాదును ఇతర పక్షం లేదా ఎక్స్చేంజ్‌లలో యొక్క ఫిర్యాదు పరిష్కార ప్రక్రియ ద్వారా సంతృప్తికరంగా పరిష్కరించలేదని ఒక పక్షం భావించినప్పుడు, స్టాక్ ఎక్స్చేంజ్‌లో లభ్యం అయ్యే మధ్యవర్తిత్వ ప్రక్రియ మార్గాన్ని పార్టీలు ఎంచుకోవచ్చు.



ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్‌ల జాబితా, మధ్యవర్తిత్వం మరియు ఫీజులు మరియు ఛార్జీలకు సంబంధించిన మరింత సమాచారం కొరకు, మీరు సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్‌ల వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చు.

## క్లెయిం చేయని షేర్‌లు/చెల్లించని డివిడెండ్ మొత్తం గురించి సమాచారం – ఐఈపిఎఫ్

కంపెనీల చట్టం, ౨౦౧౩ సెక్షన్ ౧౨౫ కింద ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్) ౨౦౧౩ ఏర్పాటు చేయబడింది, ఇన్వెస్టర్‌ల అవగాహన మరియు ఇన్వెస్టర్‌ల ఆసక్తులను సంరక్షించడానికి ఇది ఏర్పాటు చేయబడింది. ఐఈపిఎఫ్ అథారిటీ కంపెనీల చట్టం, ౨౦౧౩ యొక్క నిబంధనల కింద ఏర్పాటు చేసిన ఒక చట్టబద్ధమైన సంస్థ.



వరసగా ఏడు సంవత్సరాల పాటు చెల్లించని లేదా క్లెయిం చేయని షేర్లు మరియు అన్ని డివిడెండ్‌లు సంబంధిత కంపెనీల ద్వారా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఈపిఎఫ్)కు బదిలీ చేయబడతాయి. చెల్లించని డివిడెండ్ మరియు/లేదా క్లెయిం చేయని షేర్లను పొందడం కొరకు ఇన్వెస్టర్ లేదా అతని ప్రతినిధులు తమ క్లెయింను ఐఈపిఎఫ్ అథారిటీకి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

మరిన్ని వివరాల కొరకు, ఇన్వెస్టర్‌లు దీనిని సందర్శించవచ్చు
http://www.iepf.gov.in/IEPF/refund.html

# ౩౨

**అనుబంధం – ౧**
**(సెక్యూరిటీస్‌లో పెట్టుబడి/ట్రేడింగ్‌లో చేయదగినవి మరియు చేయకూడనివి)**

## చేయదగినవి

- సెక్యూరిటీస్ మార్కెట్‌లో మీ పెట్టుబడి అవసరాలకు మీరు ఎస్ఈబిఐ రిజిస్టర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌ని సంప్రదించవచ్చు.
- మీ పెట్టుబడి లక్ష్యం మరియు రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని బట్టి ఒక పథకం/ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టండి.
- లావాదేవీ జరిగిన ౨౪ గంటల్లోగా చేయబడ్డ ట్రేడ్‌లకు చెల్లుబాటు అయ్యే కాంట్రాక్ట్ నోట్/ధృవీకరణ మెమో కొరకు పట్టుబట్టండి. మీ డీమ్యాట్ ఖాతాలో మీ పోర్ట్‌ఫోలియోని రెగ్యులర్‌గా ట్రాక్ చేయండి.
- సంతకం చేయడానికి ముందు అన్ని డాక్యుమెంట్‌లను జాగ్రత్తగా చదవండి.
- మీ ఖాతాలపై వర్తించే అన్ని ఛార్జీలు/ఫీజులు/బ్రోకరేజీని మీరు జాగ్రత్తగా గమనించాలి మరియు దానికి సంబంధించిన రికార్డ్‌ని ఉంచుకోవాలి.
- సంతకం చేసిన డాక్యుమెంట్‌లు, అకౌంట్ స్టేట్‌మెంట్‌లు, అందుకున్న కాంట్రాక్ట్ నోట్‌లు మరియు చేసిన పేమెంట్‌లకు సంబంధించిన రికార్డ్‌ని ఉంచండి.
- మీ ఆర్థిక అవసరాలు/గోల్స్‌ని నియతానుసారంగా సమీక్షించండి మరియు అవి సాధించడం కొరకు పోర్ట్‌ఫోలియోని సమీక్షించండి.
- ఎప్పుడూ బ్యాంకింగ్ ఛానల్ ఉపయోగించి మీ లావాదేవీలకు చెల్లించండి, అంటే క్యాష్‌తో వ్యవహరించవద్దు.
- ఎప్పుడూ మీ సమాచారాన్ని అప్‌టుడేట్‌గా ఉంచండి మీ చిరునామా లేదా బ్యాంకు వివరాలు లేదా ఇమెయిల్ ఐడి లేదా మొబైల్ నెంబరులో ఎప్పుడైనా మార్పు వచ్చిన్నట్లయితే మీ స్టాక్ బ్రోకర్/డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు సమాచారం అందించండి. సిమ్ కార్డులు ఇప్పుడు విభిన్న సర్వీస్ ప్రొవైడర్‌లకు పోర్ట్ చేసే ఫీచర్‌ని కలిగి ఉండసటంవల్ల, ఇన్వెస్టర్‌లు తమ సంబంధిత ఖాతాలకు సింగిల్ మొబైల్ నెంబర్‌లను జతచేయవచ్చు. (అన్ని ముఖ్యమైన లావాదేవీలకు మొబైల్ నెంబరు కీలకమైనది.)
- మీ అన్ని పెట్టుబడులకు నామినేషన్ సదుపాయాన్ని ఉపయోగించుకోండి. డీమ్యాట్ అకౌంట్‌లో అనేక నామినేషన్‌లకు అనుమతించబడుతుంది.
- మీ రన్నింగ్ అకౌంట్‌లను నియతానుసారంగా సెటిల్ చేయండి (మీరు ఎంచుకున్న విధంగా ౩౦/౯౦ రోజులకు ఒక్కసారి).

- మీ రన్నింగ్ అకౌంట్‌ని క్రమం తప్పకుండా చెక్ చేయండి. మీట్రేడింగ్ అకౌంట్‌ని క్రమం తప్పకుండా పరీక్షించండి మరియు సమీక్షించండి.

- ఆ రోజు చేసిన ట్రేడ్‌లకు సంబంధించి రోజువారీ ఎస్ఎంఎస్ మరియు ఎక్స్ఛేంజ్ నుంచి ఇమెయిల్‌ని రెగ్యులర్ గా చెక్ చేయండి.

- ట్రేడింగ్ మెంబర్‌తో నిర్వహించే పెట్టుబడిదారుల ఫండ్‌లు మరియు సెక్యూరిటీల బ్యాలెన్స్‌లకు సంబంధించి ఎక్స్చేంజ్‌లలో నుంచి నెలవారీ ఎస్ఎంఎస్ మరియు ఇమెయిల్స్‌ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి.

## చేయకూడనివి

- పెట్టుబడి పెట్టడానికి డబ్బు అప్పు తీసుకోవద్దు.

- రిజిస్టర్ కాని బ్రోకర్లు/ఇతర రిజిస్టర్ కాని ఇంటర్‌మీడియరీలతో వ్యవహరించవద్దు.

- ఇంటర్‌మీడియరీకి అంగీకరించిన బ్రోకరేజీ/ఛార్జీల కంటే ఎక్కువగా చెల్లించవద్దు.

- నియమనిబంధనలను పూర్తిగా అర్థం చేసుకోకుండా ఎవరైనా ఇంటర్‌మీడియరీతో ఏదైనా డాక్యుమెంట్‌ని అమలు చేయవద్దు.

- ఏదైనా ఖాళీ ఫారం లేదా డెలివరీ ఇనస్ట్రక్షన్ స్లిప్‌లపై సంతకం చేయవద్దు.

- స్టాక్ బ్రోకర్/డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు అనుకూలంగా ఎలాంటి జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ (పిఓఏ) జారీ చేయవద్దు. ఒకవేళ మీరు పిఓఏ జారీ చేయాలని అనుకున్నట్లయితే, అత్యంత నిర్దిష్టంగా జారీ చేయడం ద్వారా అత్యంత జాగరూకతను పాటించండి.

- వివాదాలు తలెత్తినట్లయితే, ఇంటర్‌మీడియరీ/స్టాక్ ఎక్స్చేంజ్ సముచితమైన సమయంలోగా రాతపూర్వకంగా ఫిర్యాదు ఫైల్ చేయండి.

- డబ్బా ట్రేడింగ్ చట్టవ్యతిరేకం. ఖర్చులను ఆదా చేసినట్లుగా కనిపించినప్పటికీ, స్టాక్ ఎక్స్చేంజ్‌ల్లో చేసే విధంగా సురక్షితమైన మరియు గ్యారెంటీడ్ ట్రేడ్‌లు వంటి ఎలాంటి ప్రయోజనాలను అది అందించదు కనుక, డబ్బా ట్రేడింగ్‌కు పాల్పడవద్దు.

- మార్కెట్ చేయలేని సెక్యూరిటీలను ఆఫ్‌లోడ్ చేయాలని అనుకునే వ్యక్తి అందించే హాట్ టిప్స్ మీద ఆధారపడి మీ పెట్టుబడి నిర్ణయాలను తీసుకోవద్దు. హాట్ టిప్స్‌ని వ్యాప్తి చేయడం చట్టవ్యతిరేకమైన కార్యకలాపం, దీనిని ఎస్ఈబిఐకి నివేదించాలి.


- ఆన్‌లైన్ అకౌంట్‌కు సంబంధించిన మీ పాస్‌వర్డ్‌ని ఎవరితోనూ పంచుకోవద్దు. పాస్‌వర్డ్‌ని తరచుగా మార్చండి.

- మోసపూరితమైన స్కీంలు, రిజిస్టర్ కాని చిట్‌ఫండ్‌లు, రిజిస్టర్ కాని కలెక్టివ్ ఇన్వెస్ట్‌మెంట్ లేదా రిజిస్టర్ కాని డిపాజిట్ స్కీంల బారిన పడవద్దు.

- మీ కేవైసి డాక్యుమెంట్‌ల్లో ఖాళీగా ఉండే ప్రదేశాలను కొట్టివేయడం మర్చిపోవద్దు. మీకు కంప్యూటర్‌లు ఉపయోగించడం బాగా తెలియనట్లయితే డిజిటల్ కాంట్రాక్ట్‌లను ఎంచుకోవద్దు.

# 33

**అనుబంధం – ౨**
**(ఇన్వెస్టర్‌ల హక్కులు మరియు బాధ్యతలు)**




ఇన్వెస్టర్ల హక్కులు

- బ్రోకర్ ద్వారా కేటాయించిన యూనిక్ క్లయింట్ కోడ్ (యుసిసి)ని పొందండి.
- ఇంటర్‌మీడియరీ నుంచి అమలు చేసిన కెవైసి మరియు ఇతర డాక్యుమెంట్‌ల కాపీని పొందండి.
- కేవలం మీ యుసిసిలో మాత్రమే ట్రేడ్‌లను అమలు చేయండి.
- సభ్యుడితో అంగీకరించిన నిబంధనలు చేరుకున్నప్పుడు మాత్రమే ఆర్డర్ చేయండి. అత్యుత్తమ ధరను పొందండి.
- అమలు చేసిన ట్రేడ్‌ల కొరకు కాంట్రాక్ట్ నోట్ పొందండి విధించిన ఛార్జీల వివరాలను అడగండి.
- సకాలంలో ఫండ్‌లు, సెక్యూరిటీలను అందుకోండి.
- ట్రేడింగ్ సభ్యుడి నుంచి అకౌంట్‌ల స్టేట్‌మెంట్‌ని అందుకోండి. అకౌంట్‌ల సెటిల్‌మెంట్ కొరకు అడగండి.
- అంగీకరించిన షెడ్యూల్ ప్రకారం స్టేట్మెంట్‌లను పొందండి.

ఇన్వెస్టర్ బాధ్యతలు

- నో యువర్ క్లయింట్ (కెవైసి) డాక్యుమెంట్‌లను అమలు చేయండి మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్ లను అందించండి.
- ట్రేడింగ్ సభ్యుడితో అంగీకరించే స్వచ్ఛంద నిబంధనలను అర్థం చేసుకోండి.
- ట్రేడింగ్ సభ్యులకు ఇవ్వబడ్డ హక్కులను అర్థం చేసుకోండి.

- రిస్క్ డిస్క్లోజర్ డాక్యుమెంట్ చదవండి.
- ప్రొడక్ట్ మరియు ఆపరేషనల్ ఫ్రేమ్వర్క్ మరియు డెడ్లైన్‌లను అర్థం చేసుకోండి.
- సకాలంలో మార్జిన్‌లు చెల్లించండి.
- సకాలంలో సెటిల్‌మెంట్ కొరకు నిధులు మరియు.

# ౩౪

**అనుబంధం – ౩**
**(రిజిస్టర్ కాని ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లకు విరుద్ధంగా హెచ్చరిక)**

రిజిస్టర్ కాని ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లకు విరుద్ధంగా హెచ్చరిక



ఎస్ఈబిఐ (ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్స్) రెగ్యులేషన్స్, ౨౦౧౩ [చివరిగా జులై ౦౩, ౨౦౨౦ నాడు సవరించబడింది] కింద ఎస్ఈబిఐ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లను రిజిస్టర్ చేసుకుంటుంది. "ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్"అనగా, ఖాతాదారులు లేదా ఇతర వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహాలకు పెట్టుబడి సలహాని అందించే వ్యాపారంలో నిమగ్నం అయ్యే ఏ వ్యక్తి అయినా మరియు పెట్టుబడి సలహాదారులేదా వేరే ఏదైనా పేరుతో తనను తాను ప్రకటించుకున్న ఏ వ్యక్తి అయినా చేర్చబడతారు.

సెక్యూరిటీలు లేదా ఇన్వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్‌ల్లో పెట్టుబడి పెట్టడం, కొనుగోలు చేయడం, విక్రయించడం లేదా మరో విధంగా సెక్యూరిటీలు లేదా ఇన్వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్‌లలో వ్యవహరించడానికి సంబంధించిన సలహాను సూచించే "పెట్టుబడి సలహా"ను క్రమబద్ధీకరించడమే ఈ రెగ్యులేషన్ లక్ష్యం. అలాగే, సెక్యూరిటీలు లేదా ఇన్వెస్ట్‌మెంట్ ప్రొడక్ట్‌లను కలిగి ఉన్న పెట్టుబడి పోర్ట్‌ఫోలియోపై సలహా, రాతపూర్వక, మౌఖిక లేదా ఏదైనా ఇతర కమ్యూనికేషన్ ద్వారా క్లయింట్ ప్రయోజనం కొరకు మరియు ఫైనాన్షియల్ ప్లానింగ్ ఇందులో చేర్చబడుతుంది: వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, ఏదైనా ఎలక్ట్రానిక్ లేదా బ్రాడ్కాస్టింగ్ లేదా టెలికమ్యూనికేషన్స్ మాధ్యమం ద్వారా ఇవ్వబడ్డ పెట్టుబడి సలహా, ఈ నిబంధనల ప్రయోజనం కొరకు పెట్టుబడి సలహాగా పరిగణించబడదు. ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు ఎస్ఈబిఐ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకొని, ప్రవర్తనా నియమావళిని పాటించాలని సూచించబడుతుంది.

ఎస్ఈబిఐ రిజిస్ట్రేషన్ లేకుండా ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌గా వ్యవహరించడం చట్టవిరుద్ధం. ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఆపేందుకు ఎస్ఈబిఐ విశ్వప్రయత్నాలు చేస్తోంది. కొన్ని తప్పుడు, మరియు తెలివితక్కువ సంస్థలు తమంతటత తాముగా నమోదు చేసుకోలేకపోవచ్చు, లేదా ప్రవర్తనా నియమావళిని పాటించకపోవచ్చు. ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లు సలహా ఇవ్వడానికి మాత్రమే పరిమితం కావాలి, వారు క్యాష్ లేదా సెక్యూరిటీలను హ్యాండిల్ చేయరాదు.

ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు (ఐఎ) వలే వ్యవహరించే రిజిస్టర్డ్ మరియు అన్‌రిజిస్టర్డ్ సంస్థల కార్యకలాపాలకు సంబంధించిన మరియు ఎస్ఈబిఐకి నివేదించిన అక్రమాలలో కొన్ని దిగువ పేర్కొనబడ్డాయి:

- ఖాతాదారులకు ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌ల ద్వారా భరోసాతో కూడిన రిటర్న్స్ఆఫర్ చేయడం
- పెద్ద మొత్తంలో రిటర్న్‌ల కొరకు తప్పుడు వాగ్దానం చేస్తూ పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేయడం.
- అధిక ఫీజులు పొందడానికి క్లయింట్ యొక్క రిస్క్ ప్రొఫైల్‌కు కట్టుబడి ఉండకుండానే ఐఎ ద్వారా తప్పుడు విక్రయం. జరిగిన నష్టానికి క్లయింట్ నుంచి ఫీజులను రీఫండ్ చేయడానికి ఫిర్యాదులను అందుకున్న తరువాత, ఐఎ తమ నష్టాలను తిరిగి పొందగలడనే వాగ్దానంతో క్లయింట్‌లకు అధిక రిస్క్ ఉత్పత్తులను అందించడం.
- క్లయింట్ల తరఫున ట్రేడింగ్ చేయడం
- క్లయింట్ ప్రొఫైల్‌తో జతకాని మరియు క్లయింట్ సమ్మతి లేకుండా ఆటోమేటిక్‌గా సర్వీస్‌ని అధిక రిస్క్ ప్రొడక్ట్‌లకు అప్‌గ్రేడ్ చేయడం లేదా మార్చడం.
- ఐఎ ద్వారా పేలవమైన సర్వీస్ వల్ల ఖాతాదారులకు డబ్బు నష్టం వాటిల్లడం. - రీఫండ్ సంబంధిత విషయాలు

ఇన్వెస్టర్‌లు మార్కెట్‌లో పైన పేర్కొన్న విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాలి మరియు తమను సంరక్షించుకోవాలి మరియు క్యాపిటల్ మార్కెట్‌ల్లో నైపుణ్యం కలిగిన సంస్థలని వక్కాణించే వారితో జాగ్రత్తగా వ్యవహరించాలి. సెబి (ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్) రెగ్యులేషన్‌లు, ౨౦౧౩ [జూలై ౦౩, ౨౦౨౦ నాడు చివరిగా సవరించబడింది] కింద నమోదైన సంస్థల నుంచి మాత్రమే పెట్టుబడి సలహా తీసుకోవాలని ఇన్వెస్టర్‌లకు సలహా ఇవ్వబడుతోంది.

అటువంటి సంస్థల జాబితా దిగువ వెబ్‌సైట్‌పై లభ్యమవుతోంది: https://www.sebi.gov.in

ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లతో వ్యవహరించేటప్పుడు చేయదగినవి మరియు చేయకూడనివి

| చేయదగినవి | మరియు చేయకూడనివి |
|---|---|
| ఎల్లప్పుడూ ఎస్ఈబిఐ వద్ద రిజిస్టర్ చేసుకున్న ఇన్వెస్ట్ మెంట్ అడ్వైజర్‌లతో వ్యవహరించండి. | రిజిస్టర్ కాని సంస్థలతో వ్యవహరించవద్దు. |
| ఎస్ఈబిఐ రిజిస్ట్రేషన్ నెంబరు కొరకు చెక్ చేయండి. ఎస్ఈబిఐ వద్ద రిజిస్టర్ చేసుకున్న అన్నీ ఇన్వెస్ట్ | పెట్టుబడి సలహా సాకుతో అందించే స్టాక్ చిట్కాల ఉచ్చులో పడవద్దు. |

| | |
|---|---|
| మెంట్ **అడ్వైజర్ల** జాబిఎస్ఈబిఐ వెబ్‌సైట్‌లో లభ్యమవుతుంది. (https://www.sebi.gov.in) | మీ డబ్బును పెట్టుబడి పెట్టడానికి ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌కు ఇవ్వవద్దు. |
| ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌కు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఉన్నట్లుగా ధృవీకరించుకోండి. | భరోసాతో కూడిన రిటర్న్‌లు లభిస్తాయనే వాగ్దానాల బారిన పడవద్దు. |
| మీ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌కు కేవలం ఎడ్వైజరీ ఫీజులు మాత్రమే చెల్లించండి. | సహేతుకమైన పెట్టుబడి నిర్ణయాలను పేరాశ అడ్డుకోనివ్వకండి. |
| అడ్వైజరీ ఫీజులను బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా మాత్రమే చెల్లించండి మరియు మీ చెల్లింపుల వివరాలను పేర్కొంటూ సంతకం చేసిన రసీదులను మెయింటైన్ చేయండి. | ఆకర్షణీయమైన పెట్టుబడులు లేదా మార్కెట్ పుకార్ల బారిన పడవద్దు. |
| పెట్టుబడి సలహాను ఆమోదించడానికి ముందు ఎప్పుడూ మీ రిస్క్ ప్రొఫైలింగ్ కొరకు అడగండి. | ఎవరైనా ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్ లేదా దాని ప్రతినిధుల నుంచి ఫోన్ కాల్స్ లేదా సందేశాల ఆధారంగా మాత్రమే లావాదేవీలు చేయడం పరిహరించండి. |
| మీ రిస్క్ ప్రొఫైలింగ్ ఆధారంగా సలహా అందించమని, లభ్యం అవుతున్న పెట్టుబడి ప్రత్యామ్నాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్ కు నొక్కి చెప్పండి. | ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్ల ద్వారా పదే పదే సందేశాలు రావడం మరియు కాల్స్ చేయడం వల్ల మాత్రమే నిర్ణయాలు తీసుకోవద్దు. |
| సంబంధిత ప్రశ్నలు అన్నీ అడగండి మరియు సలహాకు అనుగుణంగా వ్యవహరించడానికి ముందు మీకుండే సందేహాలను ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్లతో నివృత్తి చేసుకోండి. | ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్లు అందించే పరిమిత కాలం డిస్కౌంట్ లేదా ఇతర ఇన్సెంటివ్, గిఫ్ట్‌లు మొదలైన వాటి బారిన పడవద్దు. |
| రిస్క్‌ని మదింపు చేయడం- పెట్టుబడి పెట్టడానికి ముందు పెట్టుబడి యొక్క రిటర్న్ ప్రొఫైల్ అదే విధంగా లిక్విడిటీ మరియు భద్రతా అంశాలను మదింపు చేయండి. | మీ రిస్క్ తీసుకునే స్వభావం మరియు పెట్టుబడి లక్ష్యాలకు జతకాని పెట్టుబడులను పెట్టడానికి తొందరపడవద్దు. |
| నియమనిబంధనలను రాతపూర్వకంగా, సంతకం చేసి, స్టాంప్ వేయమని పట్టుబట్టండి. ఎవరైనా ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌తో వ్యవహరించడానికి ముందు, సలహా ఫీజులు, సలహా పథకాలు, సిఫారసుల కేటగిరీకి సంబంధించిన ఈ నియమనిబంధనలను జాగ్రత్తగా చదవండి. | |
| మీ లావాదేవీల్లో జాగరూకతతో ఉండండి. | |
| మీ సందేహాలు మరియు క్లేశ నివృత్తి కొరకు తగిన అధికారులను సంప్రదించండి. | |
| ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్లు అస్యూర్డ్ లేదా గ్యారెంటీడ్ రిటర్న్‌లు ఆఫర్ చేయడం గురించి ఎస్ఈబిఐకి సమాచారం అందించాలి. | |

**అనుబంధం – ౮**

**(ఎఎస్‌బిఎలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ))**

ఇన్వెస్టర్‌లు ఇప్పుడు యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (యుపిఐ)ను పేమెంట్ మెకానిజంగా ఉపయోగించి ఐపివోల్లో పెట్టుబడులు పెట్టవచ్చు. యుపిఐ ఒకే మొబైల్ అప్లికేషన్‌లోనికి అనేక బ్యాంకు ఖాతాలను అందించే సిస్టమ్ (పాల్గొనే బ్యాంకు) అనేక బ్యాంకింగ్ ఫీచర్లు, అంతరాయం లేని ఫండ్ బదిలీలు మరియు మర్చంట్ పేమెంట్‌లను ఒకే మెకానిజంలో విలీనం చేస్తుంది.

UNIFIED PAYMENTS INTERFACE

యుపిఐ ఉపయోగించి ఎలా పెట్టుబడి పెట్టాలి:
యుపిఐ ద్వారా ఐపివోలో పెట్టుబడి పెట్టే ప్రక్రియలో దిగువ పేర్కొన్న ౩ ప్రధాన దశలు ఇమిడి ఉంటాయి:

యుపిఐ ద్వారా బిడ్డింగ్: దరఖాస్తు ఫారంలో పెట్టుబడిదారులు తమ యుపిఐ ఐడితో పాటు బిడ్ వివరాలను నింపాలి. ఈ దరఖాస్తులను ఇంటర్‌మీడియరీతో సబ్మిట్ చేయవచ్చు, వీరు బిడ్ వివరాలను యుపిఐ ఐడితో పాటుగా స్టాక్ ఎక్స్ఛేంజ్ బిడ్డింగ్ ప్లాట్‌ఫారంలో అప్‌లోడ్ చేస్తారు. జారీ చేసే కంపెనీ ద్వారా నియమించబడిన ఎస్క్రో/స్పాన్సర్ బ్యాంకుతో స్టాక్ ఎక్స్చేంజ్ ఇన్వెస్టర్ యుపిఐ ఐడితో ఎలక్ట్రానిక్‌గా బిడ్ వివరాలను పంచుకుంటుంది.

**ఫండ్స్ యొక్క బుకింగ్:** దరఖాస్తుదారుడి మొత్తానికి మరియు అలాట్‌మెంట్ అయితే తదుపరి నిధుల డెబిట్‌కు సమానమైన నిధులను బ్లాక్ చేయడానికి అధికారం ఇవ్వమని ఎస్క్రో/స్పాన్సర్ బ్యాంక్ ఇన్వెస్టర్‌ని అభ్యర్థిస్తుంది. ఇన్వెస్టర్ ద్వారా బ్లాక్ అభ్యర్థనను ధ్రువీకరించిన తరువాత, ఇన్వెస్టర్‌ల ఖాతాలో నిధులు బ్లాక్ చేసి, ఇన్వెస్టర్‌లకు సమాచారం అందించబడుతుంది.

కేటాయింపు ప్రక్రియ తరువాత షేర్‌ల కొరకు చెల్లింపులు: షేర్లు కేటాయించిన తరువాత, ఇన్వెస్టర్‌ల ఖాతా నుంచి నిధులను డెబిట్ చేసే ప్రక్రియ జరుగుతుంది మరియు అదనపు డబ్బు అన్బ్లాక్ చేయబడుతుంది. నిధులను బ్లాక్ చేసే సమయంలో యుపిఐ పిన్ ఉపయోగించి ఇన్వెస్టర్ ద్వారా ఇవ్వబడ్డ ఆథరైజేషన్ ఆధారంగా ఈ ప్రక్రియ జరుగుతుంది.

ఐపిఓలో పెట్టుబడి పెట్టడానికి యుపిఐని ఉపయోగించేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన పాయింట్‌లు:

- ఎస్ఈబిఐ వెబ్‌సైట్‌లో లభ్యం అయ్యే ఇష్యూఅర్ బ్యాంక్ వలే వ్యవహరించడానికి అర్హత కలిగిన 'సెల్ఫ్ సర్టిఫైడ్ సిండికేట్ బ్యాంకుల' జాబితాలో పేర్కొనబడ్డ బ్యాంకుతో మీ యుపిఐఐడిని సృష్టించండి.
- లో ఎస్ఈబిఐ వెబ్‌సైట్‌లో 'పబ్లిక్ ఇష్యూల్లో యుపిఐ ఉపయోగించడానికి మొబైల్ అప్లికేషన్‌ల జాబితా'లో పేర్కొన్న మొబైల్ అప్లికేషన్‌లు మరియు యుపిఐ హ్యాండిల్స్ మాత్రమే ఉపయోగించండి .
- సిండికేట్ మెంబర్, లేదా రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్, లేదా రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్ఫర్ ఏజెంట్ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు మాత్రమే పేమెంట్ యంత్రాంగం వలే యుపిఐతో మీ దరఖాస్తు ఫారాలను సబ్మిట్ చేయండి.
- ఐపిఓ దరఖాస్తుకు సంబంధించి యుపిఐపై ప్రతి లావాదేవీకి పరిమితి రూ.౨ లక్షలు మరియు ఇది రిటైల్ ఇన్వెస్టర్‌లకు మాత్రమే లభ్యం అవుతుంది.
- తృతీయపక్ష యుపిఐ ఐడి లేదా తృతీయపక్ష బ్యాంకు అకౌంట్ ఉపయోగించే ఇన్వెస్టర్‌లు కేటాయింపునకు.

# ౩౬

**అనుబంధం – ౫**
**పదకోశం**

| క్ర. సం. | సంక్షిప్త పదాలు | పూర్తి రూపం |
|---|---|---|
| ౧. | ఎఎమ్‌సి | యాన్యువల్ మెయింటెనెన్స్ ఛార్జీలు |
| ౨. | ఎఎస్‌బిఎ | బ్లాక్ చేయబడ్డ అకౌంట్ ద్వారా మద్దతు ఇచ్చే అప్లికేషన్ |
| ౩. | బిఎస్‌డిఎ | బేసిక్ సర్వీసెస్ డీమ్యాట్ అకౌంట్ |
| ౪. | సిఎఎస్ | కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ |
| ౫. | సిడిఎస్ఎల్ | సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ |
| ౬. | డీమ్యాట్ | డీమానిటైజ్డ్ |
| ౭. | డిపి | డిపాజిటరీ పార్టిసిపెంట్ |
| ౮. | ఐఎ | ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్వైజర్‌లు |
| ౯. | ఐజిఆర్‌సి | ఇన్వెస్టర్ గ్రీవియన్స్ రీడ్రెసల్ కమిటీ |
| ౧౦. | ఐజిఆర్‌పి | ఇన్వెస్టర్ గ్రీవియన్స్ రిజల్యూషన్ ప్యానెల్ |
| ౧౧. | ఐపిఓ | ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ |
| ౧౨. | కెఐఎన్ | కెవైసి ఐడెంటిఫికేషన్ నెంబర్ |
| ౧౩. | కెవైసి | నో యువర్ క్లయింట్ |
| ౧౪. | ఎమ్ఐఐ | మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంటర్‌మీడియేటరీలు |
| ౧౫. | ఎమ్ఎస్ఈ | మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ |
| ౧౬. | ఎన్ఎస్‌డిఎల్ | నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ |
| ౧౭. | ఎన్ఎస్ఈ లిమిటెడ్ | నేషనల్స్టాక్ఎక్స్ఛేంజ్ఆఫ్ఇండియాలిమిటెడ్ |
| ౧౮. | పాన్ | పర్మినెంట్ అకౌంట్ నెంబర్ |
| ౧౯. | పిఓఎ | పవర్ ఆఫ్ అటార్నీ |
| ౨౦. | స్కోర్స్ | ఎస్ఈబిఐ ఫిర్యాదుల క్లేశ నివృత్తి సిస్టమ్ |
| ౨౧. | ఎస్ఈబిఐ | సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా బిఎస్ఈ లిమిటెడ్ |
| ౨౨. | ఎస్ఎమ్ఎస్ | షార్ట్ మెసేజ్ సర్వీస్ |
| ౨౩. | యుసిసి | యునిక్ క్లయింట్ కోడ్ |
| ౨౪. | యుఐడి | యూనిక్ ఐడెంటిఫికేషన్ |

ఎస్ఈబిఐ ద్వారా ఇన్వెస్టర్ అవగాహనా ప్రోత్సాహాలు

- **రిసోర్స్ పర్సన్స్ ప్రోగ్రామ్స్:**

ఎస్ఈబిఐ ఎమ్ప్యానెల్డ రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఆర్థిక విద్యా కార్యక్రమాలు టైయర్ ౨/ టైయర్ ౩ నగరాలు/ పట్టణాల్లో మరియు వారి స్థానిక భాషల్లో రిటైర్డ్ వ్యక్తులు, గృహిణులు, స్వయం సహాయక గ్రూపులు, వర్కింగ్ ఎగ్జిక్యూటివ్‌లు వంటి మొదలైన వివిధ టార్గెట్ గ్రూపుల కొరకు నిర్వహించబడ్డాయి.

- **ఎస్ఈబిఐ ప్రోగ్రామ్‌లకు హాజరుకావడం:**

ఈ కార్యక్రమాల కొరకు ఎస్ఈబిఐ ఆఫీసులను సందర్శించే కాలేజీ, స్కూళ్లు మరియు ప్రొఫెషనల్ ఇన్స్టిట్యూట్ లకు చెందిన విద్యార్థుల కొరకు ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

- **రీజనల్ సెమినార్‌లు:**

స్టాక్ ఎక్స్చేంజ్‌లు, డిపాజిటరీలు, ఎఎమ్ఎఫ్ఐ, కమాడిటీస్ డెరివేటివ్స్ ఎక్స్చేంజ్‌లు మొదలైన వాటి సమన్వయంతో ఎస్ఈబిఐ ద్వారా నిర్వహించే ఇన్వెస్టర్ అవగాహనా కార్యక్రమాలు

- **ఇన్వెస్టర్ అసోసియేషన్‌ల ద్వారా ఇన్వెస్టర్ అవగాహనా కార్యక్రమాలు (ఐఏలు) :**

టైయర్ ౨/ టైయర్ ౩ నగరాలు/పట్టణాల్లో ఎస్ఈబిఐ ద్వారా గుర్తింపు పొందిన ఇన్వెస్టర్ అసోసియేషన్‌లు (ఐఏలు) ద్వారా నిర్వహించే సెక్యూరిటీ మార్కెట్‌లో ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు

- **కమాడిటీస్ డెరివేటివ్‌ల ట్రైనర్‌ల ద్వారా ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు (సివోటిలు) :**

టైయర్ ౨/ టైయర్ ౩ నగరాలు/పట్టణాల్లో ఎస్ఈబిఐద్వారా గుర్తించబడ్డ కమాడిటీస్ డెరివేటివ్ ట్రైనర్స్ (సివోటిలు) ద్వారా ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు.

- **సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్‌ల ద్వారా ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు :**

టైయర్ ౨/ టైయర్ ౩ నగరాలు/పట్టణాల్లో ఎస్ఈబిఐ ద్వారా గుర్తింపు పొందిన సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్‌లు ద్వారా నిర్వహించే సెక్యూరిటీ మార్కెట్‌లో ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు

ఈ ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు ఎస్ఈబిఐ ఇన్వెస్టర్ వెబ్‌సైట్‌లో కనుగొనవచ్చు: https://investor.sebi.gov.in

ఎఫ్ఎక్యూలు మరియు ఆన్‌లైన్ వనరులు ఈ వెబ్‌సైట్‌ల్లో లభ్యమవుతాయి:

| | |
|---|---|
| వెబ్‌సైట్: | www.sebi.gov.in |
| ఇన్వెస్టర్ వెబ్‌సైట్: | http://investor.sebi.gov.in |
| వెబ్‌సైట్ : | www.bseindia.com |
| వెబ్‌సైట్ : | www.nseindia.com |
| వెబ్‌సైట్ : | www.nsdl.co.in |
| వెబ్‌సైట్ : | www.cdslindia.com |
| వెబ్‌సైట్ : | www.msei.com |

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఎస్ఈబిఐ భవన్
ప్లాట్ నెం.సి౪-ఎ,'జి' బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్,
బాంద్రా (ఈస్ట్), ముంబై - ౪౦౦ ౦౫౧
టెలిఫోన్ : +౯౧-౨౨-౨౬౪౪౯౦౦౦ / ౪౦౪౫౯౦౦౦ I
వెబ్సైట్: www.sebi.gov.in ఇన్వెస్టర్ వెబ్సైట్: http://investor.sebi.gov.in
ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్): టెలిఫోన్ :
+౯౧-౨౨-౨౬౪౪౯౯౫౦ / ౪౦౪౫౯౯౫౦ టోల్ ఫ్రీ ఇన్వెస్టర్ హెల్ప్ లైన్: ౧౮౦౦
౨౨ ౭౫౭౫ మరియు ౧౮౦౦ ౨౬౬ ౭౫౭౫
ఇన్వెస్టర్ ఫిర్యాదుల కొరకు: https://scores.gov.in

బిఎస్ఈ లిమిటెడ్
౨౫వ అంతస్థు, పి.జె. టవర్స్, దలాల్ స్ట్రీట్, ఫోర్ట్,
ముంబై - ౪౦౦ ౦౦౧ టెలిఫోన్. : ౦౨౨ ౨౨౭౨౧౨౩౩/౩౪
వెబ్సైట్: www.bseindia.com ఇమెయిల్ ఐడి: is@bseindia.com

నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్
ట్రేడ్ వరల్డ్, 'ఎ'వింగ్, ౪వ మరియు ౫వ అంతస్థు, కమలా మిల్స్ కాంపౌండ్,
లోయర్ పరేల్, ముంబై - ౪౦౦ ౦౧౩
టెలిఫోన్ : (౦౨౨) ౨౪౯౯ ౪౨౦౦ | ఫ్యాక్స్ : (౦౨౨) ౨౪౯౭ ౬౩౫౧
ఇన్వెస్టర్ హెల్ప్ లైన్ నెంబరు ౧౮౦౦ ౨౨౨ ౯౯౦ వెబ్సైట్: www.nsdl.co.in

నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ఎక్స్చేంజ్ ప్లాజా, సి-౧, బ్లాక్ జి, బాంద్రా కుర్లా కాంప్లెక్స్,
బాంద్రా (ఈస్ట్), ముంబై - ౪౦౦ ౦౫౧
టెలిఫోన్ నెంబర్: (౦౨౨) ౨౬౫౯౮౧౦౦ - ౮౧౧౪
ఫ్యాక్స్ నెంబర్: (౦౨౨) ౨౬౫౯౮౧౨౦

సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్
మారథాన్ ఫ్యూచరెక్స్, ఎ వింగ్, ౨౫వ అంతస్తు, మాఫట్లాల్ మిల్స్ కాంపౌండ్,
ఎన్. ఎం. జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఇ), ముంబై - ౪౦౦ ౦౧౩.
టోల్ ఫ్రీ హెల్ప్ లైన్: ౧౮౦౦-౨౦౦-౫౫౩౩
వెబ్సైట్: www.cdslindia.com

మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విబ్జియోర్ టవర్స్,
౪వ అంతస్తు, ప్లాట్ నెంబర్ సి-౬౨, ఎదురుగా.
ట్రైడెంట్ హోటల్ బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై - ౪౦౦ ౦౯౮
కార్యాలయం: +౯౧ ౨౨ ౬౧౧౨ ౯౦౦౦